RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 115 పేజీలు - 08 సోమవారం 23 మార్చి 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# మళ్లీ మాదే అధికారం



● సిద్దిపేటలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే మంత్రి పదవి ● రూ.3500 కోట్ల రైతు భరోసా విడుదల ● ఎగుమతులు చేసే స్థాయికి రైతులు ఎదగాలి ● వ్యవసాయమూ తెలుసు.. చీడపీడలకు ఏ మందు వేయాలో తెలుసు ● అన్ని నియోజకవర్గాల్లో సమానంగా అభివృద్ధి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ● నర్మెట్టలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం, రైతు ఉత్సవాల సభ ● వంట నూనె రిఫైనరీ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన



**తొలి అక్షరం/సిద్దిపేట, మార్చి 22:** రైతులు ఒకే విధంగా పంటలు వేయకుండా పంటల మార్పిడి చేసుకోవాలి.. దానివల్ల పంటలు పుష్కలంగా పండి ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటారు. వాణిజ్య పంటల సాగువైపు మళ్లాలి. రైతు భరోసా నిధులు విడుదల చేస్తున్నాం.. రాష్ట్రంలోని 73 లక్షల మంది రైతులకు ఈ పెట్టుబడి సాయం అందనుంది. రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో నర్మెట్ట గ్రామంలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్‌పామ్ పరిశ్రమను ఆదివారం మంత్రులతో కలిసి ప్రారంభించారు. అక్కడే నిర్మించతలపెట్టిన వంటనూనె రిఫైనరీ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం రైతు ఉత్సవాల బహిరంగ సభలో రైతు భరోసా నిధులను సీఎం విడుదల చేశారు. ఇవాళ బ్యాంకులకు సెలవు దినం కావడంతో రైతుల ఖాతాల్లో రేపు డబ్బులు జమ కానున్నాయి. తొలి విడతగా ఎకరంలోపు ఉన్న రైతులకు రూ.3,600 కోట్లు ఖాతాల్లో జమకానున్నాయని, ఆ తర్వాత రెండో విడతలో రూ.2,650 కోట్లు, మిగతా2లో...

## కేంద్రమంత్రులతో మోడీ కీలక భేటీ

- పశ్చిమాసియా ఉద్రిక్తతల నడుమ సమావేశం
- పెట్రోలియం, విద్యుత్, ఎరువులపై చర్చ
- సరఫరాలో అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం
- హాజరైన రాజ్‌నాథ్, అమిత్ షా, నడ్డా, పలువురు మంత్రులు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ మార్చి 22:** పశ్చిమాసియా యుద్ధం తీవ్రతతో దేశంలో నెలకొన్న గ్యాస్ సంక్షోభం, ముడి చమురు కొరత వంటి అంశాలపై ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. యుద్ధం కారణంగా మిగతా2లో...


## మూసీని శుద్ధి చేయండి... ఇండ్లు కూల్చొద్దు

కుల్చాల్సి వస్తే ముందుగా పేదలకు పునరావాసం కల్పించాలి

మూసీ పునరుజ్జీవంపై చర్చలో బీజేపీ అధ్యక్షులు రాంచందర్‌రావు



**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 22:** మూసీ ప్రక్షాళనలో భాగంగా శుద్ధి చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు చెప్పారు. ఈ క్రమంలో పేదల ఇండ్లను కూల్చకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ కూల్చాల్సి వస్తే ముందుగా పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో 'మూసీ నది పునరుజ్జీవనం-వాస్తవాలు' మిగతా2లో...




## శత్రువుల నౌకలు తప్ప అన్నింటినీ అనుమతిస్తాం..

- హోర్ముజ్ సంధిపై ఇరాన్ ప్రకటన

**తొలి అక్షరం/ఇరాన్ , మార్చి 22:** హోర్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. శత్రువుల నౌకలు మినహా మిగిలిన దేశాల నౌకలు అన్నింటినీ హోర్ముజ్ జలసంధి నుంచి అనుమతిస్తామని ప్రకటించింది. 48 గంటల్లోగా హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరవాలని, మిగతా2లో...

## రైతుబంధు పాలన పోయి.. రాబందుల పాలన వచ్చే...

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 22:** రైతుబంధు పాలన పోయి రాబందుల పాలన వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఎక్స్ ద్వారా స్పందించారు. పండించిన పంటను కాంగ్రెస్ సర్కారు కొనకపోవడంతో నానాకష్టాలు పడుతున్న రైతన్నల గోడు తెలుసుకునేందుకు నవంబర్ 18న తాను స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆదిలాబాద్ మార్కెట్ యార్డ్‌కు వెళ్లానని గుర్తు చేశారు. అంతకు ముందురోజే ఆదిలాబాద్ జిల్లా ఆర్లీ(బీ)కి గ్రామానికి చెందిన తుడుం గణపతి మీడియాతో కష్టాలు చెప్పుకుంటూ కన్నీటి పర్యంతం అయ్యారని గుర్తు చేశారు.

మిగతా2లో...

## హైదరాబాద్‌ను మించి.. అమరావతి!

- అన్ని విధాలా రాజధాని అభివృద్ధి
- నాలెడ్జ్ ఎకానమీని ఊహించే ఐటీకి ప్రోత్సాహం
- తిరుమల దర్శనాలలో ఏఐ టెక్నాలజీ వినియోగం
- కల్తీ నెయ్యికి ఆస్కారం లేకుండా ప్రయోగశాలలు
- భవిష్యత్తులో ఏఐ, స్పేస్, ఎలక్ట్రానిక్స్ రంగాలు కీలకం
- రాష్ట్రాభివృద్ధికే స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్
- ప్రతి ఒక్కరూ 'గివ్ బ్యాక్ టు సొసైటీ'ని ఆచరించాలి
- ఐఎస్‌బీ లెర్నింగ్ సమ్మిట్-2026లో చంద్రబాబు



**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 22:** ఏపీ రాజధాని అమరావతిని హైదరాబాద్‌ను మించి అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని నిర్మాణం కోసం భూ సమీకరణ చేశామన్నారు. రాజధానిని అద్భుత నగరంగా తీర్చిదిద్దనున్నట్టు తెలిపారు. వైసీపీ హయంలో నాటి పాలకులు అమరావతిని శ్మశానం అంటూ గేలి చేశారని, తర్వాత దాన్ని విధ్వంసం చేశారని మండిపడ్డారు. 2024లో తమ ప్రభుత్వం వచ్చాక రాజధానిని పునర్నిర్మిస్తున్నామని తెలిపారు. అమరావతిని స్మార్ట్, బ్లూ-గ్రీన్ రాజధానిగా అభివృద్ధి చేయడంతో పాటు హైదరాబాద్‌ను మించి ఎదిగేలా లక్ష్యం నిర్దేశించుకున్నామని తెలిపారు. అమరావతిలో త్వరలో క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని, భవిష్యత్‌లో క్వాంటం పరికరాల తయారీకి కూడా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో జరిగిన సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్-2026లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సాంకేతికత, ఆర్థిక సంస్కరణలు, భవిష్యత్ ప్రణాళికలపై ప్రసంగించారు. ఆయన ఏమన్నారంటే.. మిగతా2లో...

## ఖమ్మం, ప్రజల జీవితాలను మెరుగుపరిచే.. పీపుల్స్ బడ్జెట్..!

● నేటి నుండి రైతుల బ్యాంకు ఖాతాల్లో రైతు భరోసా నిధులు ● రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ జీవిత బీమా పథకం అమలు

● రాష్ట్ర జీడీపీని పెంపొదించేలా బడ్జెట్ ప్రవేశపెట్టాం : ఉపముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి మల్లు భట్టివిక్రమార్క



2లో

## తొలివిడత రైతుభరోసా రూ.3446.94 కోట్లు

- నేడు రైతు ఖాతాల్లో జమ
- మొదట విడతలో ఎకరా వరకు అందరికీ వర్తింపు
- 68.90 లక్షల మంది రైతులకు లబ్ధి
- ఏప్రిల్ రెండో వారంలో రెండో విడత రూ.2,650 కోట్లు



2లో

## కాంగ్రెస్‌లో కొనసాగే పరిస్థితి లేదు

25న పార్టీ సభ్యత్వానికి రాజీనామా : మాజీ మంత్రి జీవన్‌రెడ్డి



2లో

## నేడు అసెంబ్లీలో వీవీపీ బిల్లు

- బేవరేజెస్ కార్పొరేషన్ వార్షిక నివేదిక
- ప్రతిపాదన
- అపాయింట్‌మెంట్లు, సిబ్బంది హేతుబద్ధీకరణ బిల్లు



2లో

# మళ్ళీ మాదే అధికారం

(మొదటి పేజీ తరువాయి)

చివరి విడత గా రూ.2,760 కోట్లు విడుదల చేయనున్నామని తెలిపారు. మొత్తం 45 రోజుల్లో రైతు భరోసా కింద 9వేల కోట్ల రూపాయలను 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో వేస్తామన్నారు.రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతోపాటు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. గతంలో కేసీఆర్ హయాంలో రైతుల కోసం ప్రతినెలా రూ.2533 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం 28 నెలల్లో ప్రతి నెలా రూ.5500 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు చేస్తోందని చెప్పారు. తుఫాన్‌కి కామారెడ్డి ప్రాంతాల్లోని పొలాల్లో ఇసుక మేటలు వేశాయని, పంట నష్టం జరిగితే ఎకరానికి రూ.10 వేల పరిహారం ఇచ్చామని అన్నారు. ఈ 28 నెలల్లో రైతుల కోసం లక్షా 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పారు. **రైతులు వాణిజ్య పంటల వైపు వెళ్లాలి..** ఒకప్పుడు క్వింటాల్ పసుపు అమ్మితే తులం బంగారం వచ్చేది, కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయని సీఎం అన్నారు. 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయాలని సూచించారు. రైతులు వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపాలని, రంగారెడ్డి జిల్లా చుట్టూ ఒకప్పుడు పాడి పరిశ్రమ, పండ్ల తోటలు ఉండేవని, ఇప్పుడు రియల్ ఎస్టేట్‌తో అవన్నీ కనుమరుగయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంట మార్పిడి కోసం రైతులు పూనుకోవాలని, మిల్లెట్స్, ఆకు కూరలు లాంటి పంటలు పండించాలని సూచించారు. **ప్రయివేటు మోజు వద్దు** మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెద్ద రైతు.. వ్యవసాయం గురించి ఆయనకు తెలిసినంతగా ఎవరికీ తెలియకపోవచ్చని, ఆయన వ్యవసాయశాఖ మంత్రిగా ఉండటం మన అదృష్టమని ముఖ్యమంత్రి అన్నారు. పంట మార్పిడి కోసం కృషి చేయాలని బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ప్రధానిని కలుస్తామన్నారు. మహిళల కోసం సోదరుడిగా నిలబడుతానని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో అత్యుత్తమ శిక్షణ పొందిన టీచర్లు లక్ష మందికిపైగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రక్షాళన చేసే బాధ్యత తీసుకున్నామని, వచ్చే విద్యాసంవత్సరం నుంచి తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ప్రారంభిస్తున్నామని చెప్పారు.నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రారంభించడమే కాకుండా విద్యార్థులకు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ప్రయివేట్ మోజులో పడొద్దు.. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ఇంజినీరింగ్ పూర్తి చేస్తే ఉద్యోగం వస్తుందన్న గ్యారెంటీ లేదు కానీ ఏటీసీ (అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు)లో చదువుకుంటే ఉద్యోగం కల్పించే బాధ్యత తనది అని చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఏటీసీల్లో చదివే విద్యార్థులకు ప్రతినెలా రూ.2వేల చొప్పున స్కాలర్‌షిప్ ఇస్తామని తెలిపారు.**సిద్దిపేటలో అవకాశం ఇవ్వాలి** 2029లోనూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి రాబోతుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో సిద్దిపేటలో కాంగ్రెస్ గెలవాలని, ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యేను మంత్రిని చేస్తామని హామీ ఇచ్చారు. సిద్దిపేటను 1984 నుంచి ఒకే కుటుంబం పాలిస్తోందని ఒక్కసారి ఇతరులకు కూడా అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్‌లా తాము వ్యవహరించడం లేదని, నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు నిర్వాసితులను ఒప్పించాకే పనులు ప్రారంభించామని తెలిపారు."మూసీలో మీ మొసలి కన్నీరు ప్రజలు అర్థం చేసుకోవడం లేదనుకుంటున్నారా? అభివృద్ధి జరగకుండా అడ్డం పడుకుంటామంటే ఊరుకుంటామా? ముఖ్యమంత్రినై సిద్దిపేటకు రాలేదా? 2029లో మళ్లీ గెలిచి సిద్దిపేటకు వస్తామ"ని సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుతో రాజకీయంగా తనకు భిన్నాభిప్రాయాలు ఉన్నాయన్నారు. కానీ వారి నియోజకవర్గాల్లోనూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ నిజాయితీ నిరూపించుకుంటున్నామని చెప్పారు. నర్మెట్ట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ పనులు తాను ముఖ్యమంత్రి అయ్యాకే ప్రారంభమయ్యాయని చెప్పారు. నిధుల విషయంలో తానేమీ వివక్ష చూపడం లేదని స్పష్టం చేశారు.కావాలంటే.. 2014 నుంచి 2023 వరకు కొడంగల్‌కు ఎన్ని నిధులు ఇచ్చారు? తామొచ్చాక ఈ ప్రాంతానికి ఎన్ని నిధులు ఇచ్చామో లెక్కలు తీద్దామని హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. పేదల కోసం పని చేస్తాం తప్ప రాజకీయ నాయకుల కోసం తాము పని చేయబోమని చెప్పారు. తనకు వ్యవసాయం తెలుసని, చీడపురుగులకు ఏ మందు వేయాలో బాగా తెలుసునని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ వెంకటస్వామి, దామోదర రాజనర్సింహ, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు.

# హైదరాబాద్‌ను మించి.. అమరావతి!

(మొదటి పేజీ తరువాయి)

సంస్కరణలు అందిపుచ్చుకుని1991లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలను అందిపుచ్చుకున్నాం. అదేదిశగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను వ్యవసాయ ఆధారిత రాష్ట్రం నుంచి పారిశ్రామిక, ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అడుగులు వేశాం. ఐటీకి సూచికగా సైబర్ టవర్స్‌ను నిర్మించాం. 'నాలెడ్జ్ ఎకానమీ' భవిష్యత్తుని ముందుగానే అంచనా వేసి ఐటీ రంగాన్ని ప్రోత్సహించాం. దీంతో బెంగుళూరు, చెన్నైలాంటి నగరాలను వదలి అంతర్జాతీయ సంస్థలు ముఖ్యంగా మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో అడుగుపెట్టాయి. అప్పట్లో నేను సెల్‌ఫోన్ గురించి మాట్లాడితే పంపుసెట్ల గురించి మాట్లాడాలని విమర్శించారు. జీనోమ్ వ్యాలీ ఏర్పాటు, ఐఎ?సబీ స్థాపన, ఫార్మా రంగంలో రెండు తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో నిలవడం కూడా అప్పటి నిర్ణయాల ఫలితమే. కరోనా సమయంలో హైదరాబాద్ నుంచి ప్రపంచానికి వ్యాక్సిన్ సరఫరా జరగడం ఈ ఎకోసిస్టం విజయానికి నిదర్శనం.**వైసీపీ హయాంలో..** వైసీపీ హయాంలో ఏపీ బ్రాండ్ పూర్తిగా తుడిచి పెట్టుకుపోయింది. 2024లో తిరిగి అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రమంతా సర్వనాశనం అయింది. విభజన సమయం కంటే దారుణంగా రాష్ట్ర పరిస్థితి తయారైంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనపై వేగంగా నిర్ణయాలు తీసుకున్నాం. ప్రస్తుతం పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీ ముందంజలో ఉంది. ఇప్పటి వరకు దాదాపు రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చాం. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి అత్యంత కీలకం. గోదావరిలో భారీ వరదలు వచ్చినా తట్టుకునేలా దీన్ని నిర్మిస్తున్నాం. 2019 నాటికి 72 శాతం ప్రాజెక్టు పనులు పూర్తి చేశాం. తర్వాత కాలంలో వైసీపీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బతింది. ఇప్పుడు మళ్లీ రూ.1000 కోట్ల వ్యయంతో పనులు చేపట్టాల్సి వస్తోంది. త్వరలో ఈ ప్రాజెక్టును పూర్తిచేసి ఇతర రాష్ట్రాలకు కూడా ప్రయోజనం చేకూరుస్తాం. అలాగే రాష్ట్రాన్ని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేస్తూ, విశాఖలో గూగుల్, రిలయన్స్ సహా డేటా సెంటర్లు ఏర్పాటు చేయనున్నాం.**గ్రీన్ ఎనర్జీలో ఏపీ నెంబర్ 1** భవిష్యత్ సాంకేతికతలో కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటం, డ్రోన్స్, స్పేస్, ఎలక్ట్రానిక్స్ రంగాలు కీలకం. వీటికి అనుగుణంగా డ్రోన్ సిటీలు, స్పేస్, ఎలక్ట్రానిక్స్ హబ్‌లను అభివృద్ధి చేస్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వంటి పునరుత్పాదక ఇంధనాలు విద్యు త్ రంగాన్ని ప్రభావితం చేస్తాయి. తక్కువ ఖర్చుతో విద్యుత్ అందించడమే లక్ష్యం. ప్రస్తుత పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో ఇంధన కొరతలు, ముఖ్యంగా ఎల్పీజీ కొరత నేపథ్యంలో పీఎన్జీ ప్రాధాన్యం పెరిగింది. దక్షిణ భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ఏపీ అగ్రస్థానంలో నిలుస్తుంది.**తిరుమలలో ఏఐ సాంకేతికత** తిరుమలలో ఏఐ సాంతికేతికతను వినియోగించి దర్శనాల సామర్థ్యాన్ని 15--20 శాతం పెంచనున్నాం. ప్రసాదాల తయారీలో వినియోగించే పదార్థాలను ఆధునిక ప్రయోగశాలల ద్వారా నిరంతరం పరీక్షిస్తున్నాం. గతంలో ఉన్నట్లుగా కల్తీ నెయ్యి సమస్యలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నాం. రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేలా 'డిజిటల్ హెల్త్ రికార్డులు' రూపొందిస్తున్నాం. భవిష్యత్తులో ఏఐ డాక్టర్ ్ససవలు అందుబాటులోకి తీసుకురానున్నాం. రైతులకు ఏఐ ఆధారిత సేవలు అందించి వ్యవసాయాన్ని ఆధునికీకరించనున్నాం. ఉద్యాన, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ఎగుమతులను పెంచాలని యువ పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నాం. రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థాయి ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు.. 15 శాతం స్థిర వృద్ధి రేటు సాధించేలా చర్యలు తీసుకుంటున్నాం. భవిష్యత్తులో జనాభా అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని 'పాపులేషన్ మేనేజ్‌మెంట్'పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.**పీపీపీతోనే అభివృద్ధి** పీపీపీ మోడల్ ద్వారా మౌలిక వసతుల అభివృద్ధి సాధ్యమైందని సీఎం చంద్రబాబు తెలిపారు. "పీపీపీ విధానంలో చేపట్టిన జేగురుపాడు విద్యుత్ ప్రాజెక్టు వంటివి విజయవంతమయ్యాయి. గోల్డెన్ క్వాడ్రిలేటరల్ రహదారులు, ఎయిర్‌పోర్టులు వంటివి దేశ అభివృద్ధికి దోహదపడ్డాయి. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం అరకు కాఫీని ప్రపంచ మార్కెట్లో ప్రమోట్ చేయడానికి 'నాంది' ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశాం. ప్రస్తుతం దీనిని గ్లోబల్ స్థాయిలో ప్రోత్సహించేందుకు ఆనంద్ మహీంద్ర లాంటి ప్రముఖులు ముందుకు వస్తున్నారు. పేదల ఆర్థిక, సామాజిక పురోగతికి పీ4 కార్యక్రమం కీలకం. 'గివ్ బ్యాక్ టు సొసైటీ' భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలి." అని సీఎం పిలుపునిచ్చారు.

# ఖమ్మం, ప్రజల జీవితాలను మెరుగుపరిచే.. పీపుల్స్ బడ్జెట్..!

**తొలి అక్షరం/ఖమ్మం, మార్చి 22:** రాష్ట్ర ప్రజల జీవనస్థితిగతులను మెరుగుపరిచే పీపుల్స్ బడ్జెట్ ను ప్రవేశపెట్టామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మంత్రి ఆర్థిక ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా బడ్జెట్ను రూపొందించినట్లు చెప్పారు. బడ్జెట్ కేటాయింపులు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలో పుట్టడం తమ అదృష్టం అన్న భరోసాను ప్రభుత్వం ప్రజలకు కల్పిస్తుందన్నారు.ఈ బడ్జెట్ సంఖ్యల చుట్టూ తిరిగే అంకెలు కాదని, ప్రజల జీవనస్థితి గతులు మెరుగుపడేలా ప్రజల చుట్టూ తిరిగే అంకెలుగా ప్రస్తావించారు. కులం, మతం, ప్రాంతం భేదం లేకుండా రాష్ట్రంలో అందరికీ ఇందిరమ్మ జీవిత బీమా పథకం వర్తింప చేస్తామని, రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలకు జీవిత బీమా అందిస్తామని తెలిపారు. మన పిల్లలే రేపటి సంపద, వారి భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తుగా భావించి వారంలో ఆరు రోజులు పౌష్టిక ఆహారం అందిస్తున్నామన్నారు. యుక్త వయసులో సరైన నిర్ణయాలు తీసుకునేందుకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టినట్లు తెలిపారు.వారం వారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తామని , ఈ సంవత్సరం కూడా నియోజకవర్గానికి 1000 ఇందిరమ్మ ఇండ్లు చొప్పున మంజూరు చేస్తున్నాం అన్నారు. పని లేని వారికి పని కల్పించేందుకు ఉపాధి హామీ పథకాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకు వెళ్లనున్నట్లు తెలిపారు. ఉద్యోగస్తుల కుటుంబాలకు నగదు రహిత వైద్య చికిత్స కార్డులు. ప్రభుత్వ ఉద్యోగికి ప్రమాదం జరిగితే 1.02 కోట్ల రూపాయల ప్రమాద బీమా అమలు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో 68,89,955 పట్టాదారులకు 3446.94 కోట్లు రైతు భరోసా కింద విడుదల చేశామని, రేపటినుండి 45 రోజుల్లో మూడు విడతల్లో రైతుల అందరి అకౌంట్లో రైతు భరోసా నిధులు జమ అవుతాయని పేర్కొన్నారు.ప్రపంచీకరణకు అనుగుణంగా మన బిడ్డలకు నైపుణ్యం నేర్పేందుకు స్కిల్ యూనివర్సిటీని స్థాపించాం, ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను నెలకొల్పుతున్నాం. అడ్వాన్డ్ టెక్నాలజీ సెంటర్లలో చదువుకునే విద్యార్థులకు రూ.2000 స్కాలర్షిప్ అందించబోతున్నా మన్నారు. విదేశాల్లో మన బిడ్డలకు ఉపాధి కోసం సీఎం ఓవర్సీస్ ఎంప్లాయ్మెంట్ ప్రవేశపెట్టామన్నారు.ఈ సంవత్సరం కొత్తగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో 14 వేల బెడ్స్ అందుబాటులోకి వస్తాయని భట్టి విక్రమార్క వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి హామ్ మోడల్ ద్వారా రూ .13,500 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. జిడిపిలో దేశంలోనే రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచేందుకు క్యూర్, ప్యూర్, రేర్ పాలసీని తీసుకువచ్చాం అన్నారు.గిరిజనుల భూములు సాగులోకి తీసుకువచ్చేందుకు 100% సబ్సిడీతో ఇందిరా సౌర గిరి జల వికాసం అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్‌లో కొనసాగే పరిస్థితి లేదు

**తొలి అక్షరం/జగిత్యాల, మార్చి 22:** కాంగ్రెస్ పార్టీలో తాను ఇకపై కొనసాగే పరిస్థితి లేదని సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగే పరిస్థితులు లేవని, ఈ నెల 25న సభ్యత్వానికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. 20నెలలుగా జగిత్యాలలో జరుగుతున్న పరిణామాలు తనను ఈ నిర్ణయానికి తీసుకొచ్చాయని, మానసిక క్షోభను అనుభవించానని తెలిపారు. నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకోవడం బాధాకరమని, అయినప్పటికీ తన సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో పార్టీ వీడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. శాసన మండలిలో ఒంటరి పోరాటం చేశానని, ప్రస్తుతం అధికారంలో ఉన్నప్పటికీ ప్రజల పక్షాన నిలబడి పోరాడినట్టు గుర్తు చేశారు.పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం వల్ల పరిస్థితులు క్లిష్టంగా మారాయని తెలిపారు. పార్టీ కార్యకర్తల హక్కులను కాలరాస్తున్నారని, గౌరవం లేని చోట కొనసాగడం సాధ్యం కాదని తేల్చి చెప్పారు. ఈ నెల 25న బండారి గార్డెన్‌లో అభిమానులు, శ్రేయోభిలాషులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. తనకు జరిగిన అన్యాయంలో ఎమ్మెల్యే పాత్ర కూడా ఉందని ఆరోపించారు. ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజ్ నిర్మాణంలో జాప్యం వల్ల ఉత్తర తెలంగాణకు కరువు ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న ఈ ప్రాజెక్టును విస్మరించడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో తన స్వేచ్ఛకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటున్నానని, ఈ నెల 25న కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. జగిత్యాలతో తన అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని తెలిపారు.

# కేంద్రమంత్రులతో మోడీ కీలక భేటీ

(మొదటి పేజీ తరువాయి)

భారత్‌లో గ్యాస్ నిల్వలు, విద్యుత్, ఎరువులు సరిపోను ఉన్నాయా? లేదా? అనే అంశంపై కేంద్ర మంత్రులతో ఆదివారం ప్రధాని ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అత్యవసరాలైన గ్యాస్, విద్యుత్, ఎరువుల పంపిణీలో అంతరాయం లేకుండా చూడాలని మోడీ సూచించారు.మూడు వారాలకు పైగా జరుగుతున్న పశ్చిమాసియా యుద్ధం ప్రభావంతో భారత్ ఇంధన కొరత, గ్యాస్ సరఫరాపై అనిశ్చితి నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. దేశ ప్రజల్లోని భయాలను తొలగించాలనే ఉద్దేశంతో ప్రధానంగా ఇంధన భద్రత, సరిపోను నిల్వలు ఉండేలా చూసుకోవడం, ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను గమనించడం వంటి వాటిపై దృష్టి సారించారు.

# మూసీని శుద్ధి చేయండి...ఇండ్లు కూల్చొద్దు

(మొదటి పేజీ తరువాయి)

అనే అంశంపై చర్చాగోష్టి నిర్వహించారు. నది పుట్టుక నుంచి చివరి వరకు సమగ్రంగా శుద్ధి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. రైతులకు, ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనం అందించాలంటే ఇది తప్పనిసరి అని పేర్కొన్నారు. మూసీ నది అంటే కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాదన్నారు. ఇది వికారాబాద్ జిల్లా నుంచి ప్రారంభమై, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల మీదుగా ప్రవహించి చివరికి కృష్ణా నదిలో కలుస్తోందని తెలిపారు.దాదాపు 240 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ నది పక్కన వేలాది మంది రైతులు పంటలు పండిస్తున్నారని గుర్తు చేశారు. పెరుగుతున్న కాలుష్యం కారణంగా ఈ నది నీటితో పండుతున్న పంటలు కూడా విషపూరితంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇది రైతులు, వినియోగదారుల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు ఉందని తెలిపారు. అందుకే ఈ ప్రాజెక్టును శుద్ధి చేయడం కాకుండా మన భవిష్యత్తుకు పెట్టుబడి అని తెలిపారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు మొదట రూ.5,000 కోట్లు అని చెప్పారనీ, కొన్ని రోజుల్లోనే రూ.7,000 కోట్లకు పెంచారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ప్రాజెక్టుల వ్యయంపై స్పష్టత లేదని విమర్శించారు. 12 మీటర్ల నుంచి 50 మీటర్ల వరకు బఫర్ జోన్ పెంచాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందన్నారు.

# శతృవుల నౌకలు తప్ప అన్నింటినీ అనుమతిస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

లేకుంటే ఇరాన్‌లోని పవర్‌ప్లాంట్లపై దాడి చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన కొన్ని గంటల్లోపే ఇరాన్ ఈ ప్రకటన చేసింది.ఐక్యరాజ్యసమితి ప్రతినిధితో ఇరాన్ ఈ విషయాన్ని వెల్లడించింది. దీంతో ఇంతకాలం హోర్ముజ్ జలసంధి విషయంలో అనుసరించిన వైఖరిలో ఇరాన్ కాస్త మెత్తబడ్డట్లు కనిపిస్తోంది. ఈ ప్రకటన ప్రకారం ఇరాన్ శత్రుదేశాలతో సంబంధం లేని నౌకల్ని ఇకపై హోర్ముజ్ నుంచి అనుమతిస్తారు. దీనికోసం భద్రత, రక్షణ కోసం ఇరాన్ సహకారం పొందాల్సి ఉంటుందని ఇంటర్నేషనల్ మ్యారిటైమ్ ఆర్గనైజేషన్‌లో ఇరాన్ ప్రతినిధి అలీ మౌసావి తెలిపారు. అవసరమైతే ఈ విషయంలో నౌకల రక్షణ కోసం ఐక్యరాజ్యసమితితో కలిసి పని చేస్తామని వెల్లడించారు. గల్ఫ్ తీరంలో నౌకాయన సిబ్బంది రక్షణ కోసం సహకరిస్తామని, దీనంతటికీ ఇరాన్ మీద శతృదేశాలు దాడులు చేయడమే కారణమని అన్నారు.దౌత్యమార్గం తమ మొదటి ప్రాధాన్యమని, అయితే, ఉద్రిక్తతలు తగ్గాలంటే పరస్పర విశ్వాసం, నమ్మకం అవసరమని ఆయన అలీ మౌసావి వ్యాఖ్యానించారు. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా దాడులు చేసిన తర్వాత నుంచి హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. ఒక్క చుక్క ఆయిల్ కూడా ఈ మార్గంలో అమెరికా, ఇజ్రాయెల్‌లకు వెళ్లనిచ్చేది లేదని తెలిపింది.

# రైతుబంధు పాలన పోయి.. రాబందుల పాలన వచ్చే...

(మొదటి పేజీ తరువాయి)

నాలుగు రోజులుగా మార్కెట్ యార్డులో ఉంటున్నా ఆయన సోయాబీన్ పంటను కొనడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. కాంగ్రెస్ సర్కారు ఇట్లాగే పంటను కొనకుండా వేధిస్తే, ఆయనకు మరణం తప్ప మరోమార్గం లేదని రోదించారని వివరించారు.రుణమాఫీ కాక, రైతుభరోసా రాక, అప్పుల బాధ తీవ్రమై మూడు రోజుల క్రితం గణపతి ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఆత్మహత్య కాదనీ, ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యనే అని తెలిపారు.

# తొలివిడత రైతుభరోసా రూ.3446.94 కోట్లు

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 22:** రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పథకంలో భాగంగా తొలి విడతలో రాష్ట్ర ప్రభుత్వం రూ.3,446.94 కోట్లను విడుదల చేసింది. ఆదివారం సెలవు దినం కావడంతో సోమవారం రైతుల ఖాతాల్లో ఆ డబ్బులు జమ కానున్నాయి. అయితే, తొలి విడతలో భూమి ఉన్న ప్రతి రైతుకూ ఒక ఎకరా వరకు(మొత్తం 57,44,907.19 ఎకరాలు) మాత్రమే ఇది వర్తించనున్నది. దీంతో 68,89,955 మంది రైతులకు లబ్ధిచేకూరనున్నది.ఏప్రిల్ రెండో వారంలో రూ.2,650 కోట్లు, మూడో విడతలో రూ.2,760 కోట్లను విడుదల చేయనున్నది. రెండో విడత పూర్తయ్యే సరికి 70 నుంచి 80 శాతం రైతులకు రైతు భరోసా పూర్తికానున్నది. అత్యధికంగా నల్లగొండ జిల్లాలోని 5,22,313 మంది రైతులకు 268.57 కోట్ల రూపాయల లబ్ధి చేకూరనున్నది. అత్యల్పంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 24,935 మంది రైతులకు 10.43 కోట్లు విడుదల కానున్నాయి.

# నేడు అసెంబ్లీలో వీవీపీ బిల్లు



**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 22:** రెండు రోజుల విరామానంతరం రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం తిరిగి ప్రారంభం కానున్నాయి. ఉదయం 10 గంటలకు ఆరంభమయ్యే సభలో స్పీకర్ తొలుత ప్రశ్నోత్తరాలను చేపట్టనున్నారు. అత్యంత కీలకమైన తెలంగాణ వైద్య విధాన పరిషత్ (వీవీపీ) బిల్లు సభ ముందుకు రానుంది. ప్రశ్నోత్తరాల్లో పురపాలక, పట్టణాభివృద్ధి, రవాణా, రోడ్లు, భవనాలు, ఎస్సీల అభివృద్ధి, మహిళా, శిశు, వికలాంగుల సంక్షేమం, విద్య, పరిశ్రమలు, వాణిజ్యం, హోం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు చెందిన వివిధ అంశాలపై సభ్యులు ప్రశ్నలు వేయనున్నారు.అనంతరం రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన వార్షిక నివేదిక (2018-19)ను మంత్రి జూపల్లి కృష్ణారావు సభలో ప్రవేశపెట్టనున్నారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను సెకండరీ హెల్త్‌కేర్ సర్వీసెస్‌గా మార్చిన నేపథ్యంలో సంబంధిత బిల్లును వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెడతారు. ప్రభుత్వ ఉద్యోగుల అపాయింట్‌మెం ట్లు, సిబ్బంది హేతుబద్ధీకరణ బిల్లును ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెడతారు. ఆ తర్వాత 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై చర్చను స్పీకర్ ప్రారంభిస్తారు.

# సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది దంపతులు



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్ 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ వేడుకలో పాల్గొన్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి,దంపతులు ఈ కార్యక్రమం లో నెక్కొండ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్,మాజీ జడ్పీటీసీ సరోజ హరికిషన్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి,కట్కూరి నరేందర్ రెడ్డి,నెక్కొండ పట్టణ మాజీ ఉప సర్పంచ్ దేవానబోయిన విరభద్రం,మండల నాయకులు బక్కి కుమారస్వామి,మాతంగి రాజు,గొల్లపల్లి సర్పంచ్ మైల కుమారుస్వామి,మాజీ సర్పంచ్ లింగాల విజయవెంకన్న,బశీజరపల్లి మాజీ సర్పంచ్ బాధవత్ స్వరూప రవి,నాగారం మాజీ సర్పంచ్ శీలం వెంకన్న,చెరుకు లెనిన్,బాధవత్ విరస్వామి, బోడ అనిల్, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అప్పలరావు పేట్ ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణము

- పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పలరావు పేట్ 10మరియు తొపనపల్లి 10గ్రామంలో లక్షలతో అంతర్గత సిసి రోడ్డుమరియు సైడ్ కాలువలనిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారి వెంట టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, అప్పలరావుపేట సర్పంచ్ ఉడుగుల అశోక్, తొపనపల్లి సర్పంచ్ చాగంటి మమత -తిరుమల్,పత్తిపాక సర్పంచ్ లావుడ్యా సామ్యా, ఉపసర్పంచ్ మాలి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ లావుడ్యా తిరుమల్ పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి సుధాకర్ రెడ్డి చల్లా శ్రీపాల్ రెడ్డి,మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,కొత్తపల్లి రత్నం మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ మాజీ ఎంపీటీసీ మచ్చ వీరన్న,ఎన్ ఎస్ యు ఐ బోడ శ్రీకాంత్ కొనిజెటి బిక్షపతి బాల్నే ప్రశాంత్ అప్పలరావు పేట్ తొపనపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులువర్రె సూరయ్య,కొయ్యడి శ్రీనివస్, బండారు రమేష్,పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశంకు శుభాకాంక్షలు తెలిపిన నాతి పరశురాములు గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 22:** రామన్నపేట మండలం కుంకుడు పాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నాతి. పరుశురాములుగౌడ్ బొక్క. సురేష్ రెడ్డి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను ప్రభుత్వ విప్ గా ప్రకటించిన సందర్భంగా కుంకుడు పాముల గ్రామం తరపునఎమ్మెల్యే వేముల వీరేశం ను వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినారు



# సీఎంఆర్ఎఫ్ సాయం పేదలకు వరం: పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 22:** సీఎంఆర్ఎఫ్ సాయం పేదలకు వరం అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 44,పట్టణానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు రూ.20,20,500 లక్షల విలువచేసే చెక్కులను ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు.తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్,ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందని అన్నారు.నిరుపేదల వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా అందిస్తున్న సాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.నిరుపేదల ఇబ్బందులు గుర్తించి సీఎంఆర్ఎఫ్ సాయం తక్షణ మంజూరుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ప్రకటించారు. పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం వినూత్నమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్,కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కౌన్సిలర్ ముద్దసాని సురేష్, నాయకులు పింగిలి ఉష,ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, ముద్దం విక్రమ్ రెడ్డి,బసన బోయిన రాజేష్ యాదవ్,ముద్దం మహబూబ్ రెడ్డి, ప్రతి కంఠం దేవేందర్ రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గోశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల ఆదర్శప్రాయ సేవ

- రూ.60,116 విరాళం అందజేసిన తొర్రూర్ జడ్పీఎస్ఎస్ 198485 బ్యాచ్
- స్నేహానికి, సామాజిక బాధ్యతకు అరుదైన నిదర్శనం





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 22:** తొర్రూరు పట్టణంలోని అన్నారం రోడ్డులో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ గోశాల అభివృద్ధికి తొర్రూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీఎస్ఎస్) పూర్వ విద్యార్థులు విశేష సేవా భావాన్ని చాటుకున్నారు. 198485 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు కలిసి గోశాల నిర్వహణ, సంరక్షణ, అభివృద్ధి కోసం రూ.60,116/- నగదును శనివారం విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా పెదగాని సోమయ్య, కల్లూరి నాగేంద్ర చారి మాట్లాడుతూ.. తమ మిత్ర బృందం ఏ కార్యక్రమం ప్రారంభించినా గోమాత ఆశీస్సులు పొందడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. గోసంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి, సమాజంలోని ప్రతి వ్యక్తి గోమాతకు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. గోమాత ఆశీస్సులు మనపై, మన కుటుంబాలపై ఎల్లప్పుడూ ఉండాలని, భవిష్యత్ తరాలకు శ్రేయస్సు కలుగుతుందని పేర్కొన్నారు.గోసంరక్షణకు భారతీయ సంస్కృతిలో ఉన్న ప్రాధాన్యతను గుర్తుచేస్తూ, గోశాలలు సామాజిక సేవకు కేంద్రాలుగా నిలుస్తాయని పూర్వ విద్యార్థులు తెలిపారు. గోశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ సమాజానికి సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. గోశాలల పరిరక్షణకు దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో తంగిరాల శ్రీనివాసరావు, కేతిరెడ్డి యాకూబ్ రెడ్డి, పెండెం రమేష్, చిట్యాల వెంకన్న, మాచర్ల శంకర్, మడిపెద్ది కొమురయ్య, మడిపెద్ద సోమయ్య, దీకొండ వెంకటయ్య, ముత్తినేని రాజమల్లు,దురుసోజు నాగేశ్వరరావు, అనుమాండ్ల కుశలవరెడ్డి, కే వెంకటరమణ, జన్నపురెడ్డి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యూత్ అధ్యక్షులు సింగంకు శుభాకాంక్షలు తెలిపిన నూతన పాలకవర్గం

**- మేజర్ గ్రామపంచాయతీ వార్డ్ నెంబర్ యాట- శ్రావణి వినీత్**




**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ జన్మదినం సందర్భంగా నెక్కొండ అతిధి గృహశీలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన, పాలక వర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సింగం శ్రావణి-ప్రశాంత్, వార్డు సభ్యులు మహ్మద్ అమీర్, రామారపు శిరీష రాము,రావుల మధుకర్ రెడ్డి, భుక్య రవి కుమార్, మోటశీ మౌనిక కృష్ణం రాజు, యాట శ్రావణి-వినీత్, చల్లా విష్ణు రెడ్డి, చొప్పరి జ్యోతి శ్రీకాంత్, కకేర్ల విజయ కందిక ఉమా తదితరులు పాల్గొన్నారు.

# మాటేడులో వైభవంగా శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 22:** చారిత్రాత్మక కాకతీయ కట్టడాల నిలయమైన మాటేడు గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామంలోని శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి మరియు శ్రీ రాధా వేణుగోపాల స్వామి వారి ఆలయాల్లో ఉగాది పర్వదినం సందర్భంగా ప్రారంభమైన నవరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజున స్వామివారి ఎదురుకోళ్లు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని వేద పండితులు శ్రీ రమేష్ శర్మ, శ్రీ శివశర్మ, శ్రీ శ్రీనివాస శర్మ, శ్రీ దేవయ్య, మరియు శ్రీ క్రాంతి గార్ల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా, వేదోక్త విధానంలో నిర్వహించారు. భక్తుల జయజయధ్వానాల మధ్య జరిగిన ఈ కల్యాణ వేడుక కన్నుల పండుగగా నిలిచింది.ఈ పవిత్ర కల్యాణ కార్యక్రమానికి కన్యాదాతలుగా:మాజీ సర్పంచ్ సునీత పినాకపాణి దంపతులు జంగేటి శ్రీవల్లి - సాయికుమార్ దంపతులు దుర్గరాజు లక్ష్మీ హైమా - రజినీకాంత్ దంపతులు వ్యవహరించి స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు.ఈ వేడుకలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ జిల్లా చైర్మన్ డా. సుంకరనేని నాగవాణి మురళీకృష్ణ దంపతులు, గ్రామ సర్పంచ్ నాగరబోయిన సునీల్ కుమార్, దేవాలయాల చైర్మన్లు బుర్ర సురేష్, బొల్లం లింగస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వీరితో పాటు పసుమర్తి శాంత సీతారాములు, సురేందర్ రాజు, నర్సింబాబు, ప్రవీణ్ రాజు, దినేష్ రాజు, సముద్రా శ్రీనివాస్, కొమురారెడ్డి, సూర హరికృష్ణ, వల్లపు రమేష్, సంకటాల శ్రీనివాస్, నలమాస యాకయ్య మరియు గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమం అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాల పంపిణీ జరిగింది.

# ప్రజా గొంతుకకు ఇచ్చే గౌరవం ఇదేనా..? గద్దర్ ఆత్మ ఘోషించేలా అవార్డుల పంపిణీ!

- గద్దర్ అంటే వ్యక్తి కాదు.. ఒక తత్వం! ఆయన పేరును ప్రచారానికి వాడుకుంటారా?
- నిజమైన ఉద్యమకారులను విస్మరించి, పైరవీకారులకు పట్టం కడతారా..?
- అవార్డుల ఎంపికలో పారదర్శకత ఏది..? నిలదీసిన గాయకుడు నాగెల్లి మురళి



**తొలి అక్షరం/ఇనుగుర్తి, మార్చి 22:** తెలంగాణ మలిదశ ఉద్యమ గొంతుక, సాంస్కృతిక వారధి నాగెల్లి మురళి రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. గద్దర్ పేరుతో ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన అవార్డుల తీరుపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇది గద్దర్ ఆత్మకు ఇచ్చే గౌరవమా లేక ఆయన పేరును కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడమా? అంటూ ఘాటైన ప్రశ్నలు సంధించారు.**గద్దర్: ఒక తరం పోరాట గళం** గద్దర్ అంటే కేవలం ఒక వ్యక్తి కాదు, ఆయన ఒక ఉద్యమం. పల్లె కన్నీరు పెడుతుందో, పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా వంటి వేలాది పాటలతో అణగారిన వర్గాల గుండె చప్పుడుగా నిలిచారు. ప్రజా యుద్ధనౌకగా పేరుగాంచిన ఆయన, తన జీవితాంతం సామాజిక న్యాయం కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం గళమెత్తారు.**అర్హులెవరు? అనర్హులెవరు?** గద్దర్ పేరుతో ఇచ్చే అవార్డులు కేవలం గ్లామర్ ఉన్న వారికో, పైరవీకారులకో కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల కష్టాలను పాటగా మలిచే నిజమైన ప్రజా కళాకారులకు దక్కాలని మురళి డిమాండ్ చేశారు. “ముఖ్యమంత్రి గారూ.. గద్దర్ అన్నపై మీకు గౌరవం ఉండొచ్చు, కానీ అది చేతల్లో కనిపించడం లేదు. అవార్డుల ఎంపికకు మీరు పాటించిన ప్రమాణాలు ఏవి?“ అని సూటిగా ప్రశ్నించారు. పారదర్శకత లేని ఎంపిక ప్రక్రియ గద్దర్ ఆశయాలను అపహాస్యం చేయడమేనని ఆయన హెచ్చరించారు.

# ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి




**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో 20-50వేల లక్షలతో అంతర్గత సిసి రోడ్డుమరియు సైడ్కాలువలనిర్మాణ పనులకుశంకుస్థాపన చేసిన గౌరవ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు వారి వెంట టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,చంద్రుగొండ సర్పంచ్ బక్కి కవిత -అశోక్, ఉపసర్పంచ్ బుద్దె సంపత్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్,లావుడ్యా తిరుమల్,పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణకోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, చల్లా శ్రీపాల్ రెడ్డి మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు బక్కి నరేష్,మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ కొనిజెటి బిక్షపతి, చంద్రుగొండ గ్రామ కాంగ్రెస్ నాయకులు సాంబయ్య,బక్కి శేఖర్ రేవంత్ కొమ్ముల చిన్నారి సంగని మధు,పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గుప్త నిధుల తవ్వకాలు దుర్మార్గం..

**నిందితులను కఠినంగా శిక్షించాలి**

**బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**

**విష్ణు వర్ధన్ రెడ్డిని కలిసిన వేములనర్వ గ్రామస్తులు...**





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి22:** గుప్త నిధుల తవ్వకాలు దుర్మార్గం అని, ఆలయాలను ధ్వంసం చేసే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. కేశంపేట మండలం వేములనర్వ గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరపడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆయన మండిపడ్డారు. ఈ ఘటనపై వేములనర్వ గ్రామ యువకులు విష్ణువర్ధన్ రెడ్డిని కలిసి, అక్రమ తవ్వకాలపై చర్చించారు.ఆయన ఆలయ ఈఓ తో, కేశంపేట స్టేషన్ హౌస్ ఆఫీసర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడారు. రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా, ఈ ఘటనకు బాధ్యులైన గ్రామ సర్పంచ్ భర్త చిన్న నర్సిములు, పూజారి వేణయ్య పం తులు ఇతర దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు. పవిత్రమైన ఆలయాల్లో ఇలాంటి అక్రమ తవ్వకాలు జరిపి భక్తుల మనో భావాలను దెబ్బతీయడం సరికాదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన అధికారులను కోరారు.

## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిసిన కందిమల్ల గోపాల్ రెడ్డి సర్పంచ్ నీర్నెంల



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 22:**రామన్నపేట మండలం నీర్నంల గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిశారుఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్‌కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ నాయకులు వల్లే. శేఖర్ రెడ్డిఆవుల శ్రీను తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి చేతుల మీదుగా అరుదైన గౌరవం అందుకున్న పున్న వెంకటేశం




**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 22:**రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పద్మశాలి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పున్న. వెంకటేశం పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ స్థాయి అవార్డు ప్రధాన ఉత్సవంలో భాగంగా మాజీ మంత్రి బాబు మోహన్ చేతుల మీదుగా జాతీయస్థాయి అవార్డు అందుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ పద్మశాలి సంక్షేమ సంఘానికి కృషి చేస్తానని తనకు దక్కిన గొప్ప గౌరవం అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ సంఘం నాయకులు అప్పం తిరుమలయ్య బడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు




# ఇసుక 'కోట'లకు రెవెన్యూ గండి: నరసింహులపేటలో

# అక్రమ రవాణాపై ఉక్కుపాదం!

**తహసీల్దార్ కఠిన నిర్ణయం: అడ్డదారులకు అడ్డుకట్ట వేస్తూ గ్రామ సరిహద్దుల్లో ట్రెంచ్‌ల తవ్వకం**

**జేసీబీలతో మోహరింపు: రామన్నగూడెం, జయపురంతో పాటు పలు తండాల్లో రాకపోకలు బంద్.**

**పాత నిల్వల మాటేమిటి?: గ్రామాల్లో గుట్టలుగా ఉన్న ఇసుక డంపులపై సర్వత్రా ఉత్కంఠ.**

**గుర్తిస్తారా.. వదిలేస్తారా?: ఇప్పటికే నిల్వ చేసిన అక్రమ నిల్వలపై ఎమ్మార్వో యాక్షన్ ప్లాన్ ఏంటి?**

**ప్రజల్లో చర్చ: అధికారుల చర్యలు శాశ్వత పరిష్కారమా? లేక కంటితుడుపు చర్యలా?**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 22:** మహబూబాబాద్ జిల్లా నరసింహులపేట మండలంలో ఇసుక అక్రమ రవాణాదారుల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు రెవెన్యూ యంత్రాంగం నడుం బిగించింది. గత కొంతకాలంగా వాగుల నుంచి అడ్డగోలుగా సాగుతున్న ఇసుక దందాను అరికట్టాలని తహసీల్దార్ రమేష్ బాబు గట్టి నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో రాకపోకలు సాగకుండా జేసీబీలతో భారీ కందకాలు (ట్రెంచ్‌లు) తవ్వించి రవాణా మార్గాలను మూసివేయించారు. **సరిహద్దుల్లో దిగ్బంధం..** మండల పరిధిలోని రామన్నగూడెం, ఫకీరా తండా, కౌసల్యాదేవిపల్లి, జయపురం, బక్క తండా గ్రామాల్లోని ఇసుక క్వారీల దారులను అధికారులు మూసివేశారు. జేసీబీ యంత్రాల సహాయంతో లోతైన ట్రెంచ్‌లు తవ్వించడం ద్వారా వాహనాలు లోపలికి రాకుండా, బయటకు వెళ్లకుండా కట్టడి చేశారు. రాత్రివేళల్లో గుట్టుచప్పుడు కాకుండా సాగే ఇసుక తరలింపునకు ఈ చర్యలు గట్టి ఎదురుదెబ్బ అని అధికారులు భావిస్తున్నారు. **పాత డంపులపై సందేహాల ముసురు!** అయితే, అధికారులు తీసుకుంటున్న ఈ ముందస్తు చర్యలు ఒకవైపు ప్రశంసలు అందుకుంటున్నా, మరోవైపు గ్రామాల్లో ఇప్పటికే పేరుకుపోయిన 'ఇసుక కొండలు' అధికారుల చిత్తశుద్ధికి సవాలుగా మారాయి. మండలంలోని పలు గ్రామాల్లో అక్రమార్కులు ఇప్పటికే భారీగా ఇసుకను నిల్వ (డంపులు) చేశారు. "కొత్తగా రాకుండా అడ్డుకుంటున్నారు సరే.. మరి ఇప్పటికే ఇంట్లోనే ఉన్న దొంగను ఏం చేస్తారు?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. **ఎమ్మార్వో దృష్టి సారించేనా?** ప్రస్తుతం నిల్వ ఉన్న డంపులను ఎమ్మార్వో గుర్తిస్తారా? వాటిని సీజ్ చేసి ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటారా? అన్నది ఇప్పుడు మండలంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ అక్రమ నిల్వల వెనుక ఉన్న సూత్రధారులెవరో బహిర్గతం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రెవెన్యూ శాఖ తీసుకున్న ఈ నిర్ణయం కేవలం తాత్కాలిక వాహన నియంత్రణకే పరిమితమవుతుందా, లేక అక్రమ నిల్వలపై మెరుపు దాడులు నిర్వహించి పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తారా అనేది వేచి చూడాలి.



# బ్రాహ్మణ కొత్తపల్లిలో 'అంగడి' సందడి: ఎస్సై చిర్ర రమేష్, సర్పంచ్ చిర్ర యకాంతం గౌడ్ చేతుల మీదుగా వారాంతపు సంత ప్రారంభం

**గ్రామ ఆర్థిక వికాసానికి సరికొత్త వేదిక**

**రైతులు, చిన్న వ్యాపారుల ముఖాల్లో చిరునవ్వు**

**వేదిక: బ్రాహ్మణ కొత్తపల్లి**

**గ్రామ కేంద్రం, నెల్లికుదురు మండలం.**

**ముఖ్య అతిథులు: ఎస్సై చిర్ర రమేష్,**

**సర్పంచ్ చిర్ర యకాంతం గౌడ్.**

**లక్ష్యం: స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించడం, ప్రజలకు తక్కువ ధరకే వస్తువులను అందించడం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 22:** నెల్లికుదురు,మండల కేంద్రంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో సరికొత్త అధ్యాయం మొదలైంది. గ్రామ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన వారాంతపు అంగడి సంతను ఆదివారం నాడు నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ మరియు సర్పంచ్ చిర్ర యకాంతం గౌడ్ కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ వీధులన్నీ వ్యాపారులు, కొనుగోలుదారులతో సందడిగా మారాయి. **పోలీస్ శాఖ సహకారం ఉంటుంది: ఎస్సై చిర్ర రమేష్** సంతను ప్రారంభించిన అనంతరం ఎస్సై చిర్ర రమేష్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇలాంటి వారాంతపు సంతలు నిర్వహించడం వల్ల స్థానిక రైతులు, వ్యాపారులకు మంచి వేదిక లభిస్తుందని తెలిపారు. ప్రజలు తమకు కావలసిన వస్తువులను తక్కువ ధరకే పొందగలుగుతారని, ఇలాంటి కార్యక్రమాలు గ్రామ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. సంతలో శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా పోలీస్ శాఖ తరపున అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. **గ్రామ ప్రగతికి ఇది ఒక ముఖ్యమైన అడుగు: సర్పంచ్ చిర్ర యకాంతం గౌడ్**సర్పంచ్ చిర్ర యకాంతం గౌడ్ మాట్లాడుతూ.. బ్రాహ్మణ కొత్తపల్లిలో ఈ వారాంతపు అంగడి సంత ప్రారంభం గ్రామ అభివృద్ధిలో ఒక కీలక మైలురాయి అని అభివర్ణించారు. రైతులు, చిన్న వ్యాపారులు తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించే అవకాశం కలుగుతుందని, గ్రామ ప్రజలు కూడా దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సమీపంలోనే అన్ని అవసరాలను తీర్చుకోగలరని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత అభివృద్ధి చేసి, గ్రామాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, మహిళలు, యువత మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, అంగడి ప్రారంభోత్సవాన్ని ఘనంగా విజయవంతం చేశారు. ఈ సంత ఏర్పాటుతో బ్రాహ్మణ కొత్తపల్లిలో పండుగ వాతావరణం నెలకొంది.

## అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 22:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రాజీవ్ నగర్ నందమూరి నగర్ ఎస్సి కాలనీలలో 50 లక్షలతో అంతర్గత సిసి రోడ్డుమరియు సైడ్ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారి వెంట టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,ఉపసర్పంచ్ సింగం శ్రావణి -ప్రశాంత్,ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ లావుడ్యా తిరుమల్ పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణకోశాధికారి కేవీ సుబ్బారెడ్డి,రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాక్షులు పోలిశెట్టి బాను, చల్లా శ్రీపాల్ రెడ్డి,మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి మహ్మద్ ఖలీల్ , ఎన్ ఎస్ యు ఐ బోడ శ్రీకాంత్ నాయక్ మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్,అన్వర్ కొనిజెటి బిక్షపతి, రిటైర్డ్ కరెంట్ ఏ ఈ చల్లా రగోత్తం రెడ్డి, గరికపాటి కృష్ణ రావు, కక్కెర్ల నాగయ్య, దుగ్గి వెంకట్ రెడ్డి, రావుల భాస్కర్ రెడ్డి, వార్డ్ సభ్యులు మౌటం మౌనిక కృష్ణంరాజు,ముద్రబోయిన శ్రీకాంత్ రావుల మధుకర్ రెడ్డి, మహ్మద్ అమీర్ యాట శ్రావణి వినీత్ కక్కెర్ల విజయ ఐలయ్య రాజీవ్ నగర్ కాలనీవాసులు తాటికాయల యాకయ్య వడ్డూరి కుమార్, మోతె రమేష్ నర్ర సురేష్ జన్ను కనకరాజు అరుణ్, పాషా ఖాజా రాజు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ చెక్కు అందచేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

**• మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి**

**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 22:**వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ మైనారిటీ సయ్యద్ అజిముల్లా సన్నాఫ్ అమానుల్లా కి ముఖ్య మంత్రి సహాయనిద నుండి 17,500 వందల రూపాయల చెక్కు అందచేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి. ప్రజలను ఉద్దేశించి టిపిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి మాట్లాడుతు కార్పొరేట్ ఆసుపత్రు లలో డబ్బులు వెచ్చించి నిరాశ చెండాకుండ వారికీ సకాలంలో కొంత అమౌంట్ ని ముఖ్య మంత్రి నిధి నుండి సహాయం అందిచడం చాలా సంతోషం అని వ్యక్తం చేశారు.లబ్ధిదారుడు మాట్లాడుతు నాకు ఈ సహాయం అందించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మరియు పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి కి నెక్కొండ వ్యవసాయమార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి కి నెక్కొండ మండల అధ్యక్షులు అశోక్ కి మైనారిటీ కాంగ్రెస్ నాయకులకు మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, మాజీ సోసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి రిటర్డు కరెంట్ ఏ ఈ చల్లా రగోత్తం రెడ్డి మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి మహ్మద్ ఖలీల్ మైనారిటీ కాంగ్రెస్ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ కొనిజెటి బిక్షపతి, వార్డు సభ్యులు మహ్మద్ అమీర్ జవ్వాజి మాణిక్యం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బడుగు బలహీనవర్గాల ధైర్యం "వీర్లపల్లి శంకర్"

- షాద్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్
- టిపిసిసి ఓబీసీసెల్ చైర్మన్ ప్రమాణస్వీకారం సందర్భంగా అభినందనలు



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి22:** షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వారి ధైర్యం వీర్లపల్లి శంకర్ అని షాద్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ అభినందించారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ చైర్మన్ గా షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ను నియమించిన నేపథ్యంలో రేపు గాంధీభవన్ లో ఓబిసి చైర్మన్ గా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రమాణస్వీకారం చేయడం సంతోషకరమని అన్నారు. ఎన్నో ఒడిదుడుకులతో రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన వీర్లపల్లి శంకర్ నేడు చిన్నస్థాయి నుండి ఎంతో పెద్ద స్థాయికి ఎదగడం విశేషమని మున్సిపల్ వైస్ చైర్మన్ అందేమోహన్ కొనియాడారు.తెలంగాణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ గా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నియామకం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చొరవ తీసుకోవడం విశేషమని పేర్కొన్నారు. వీర్లపల్లి శంకర్ రాజకీయాలపై ఆసక్తితో 1992లో కాంగ్రెస్ పార్టీలో చేరి 1995 నుండి 2002 వరకు సర్పంచ్‌గా గెలిచాడనీ, ఆయన 2004 నుండి పదేళ్లు కొత్తూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా పని చేశాడనీ పేర్కొన్నారు. 2009 ఎన్నికల్లో చౌలపల్లి ప్రతాపరెడ్డి గెలుపులో కీలకంగా పని చేశారన్నారు. 2023లో అసెంబ్లీ ఎన్నికల్లో షాద్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ పొంది, నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి బీఆర్‌ఎస్ అభ్యర్థి అంజయ్య యాదవ్‌పై ఓట్ల 7000 పైచిలుకు మెజారిటీతో ఎమ్మెల్యేగా తొలిసారి ఎన్నికయ్యాడనీ పేర్కొన్నారు. 2024 సెప్టెంబర్ 13న పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీకి హెడ్‌గా నియమితుడయ్యాడనీ ఆ తర్వాత టిపిసిసి ఓబీసీ చెర్మన్ గా నియమితులు అయ్యారనీ అందే మోహన్ స్పష్టం చేశారు.

# తొపనపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణము పనులకు శంకుస్థాపన

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం తొపనపల్లి గ్రామంలో 10 లక్షలతో అంతర్గత సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారి వెంట టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ,తోపనపల్లి సర్పంచ్ చాగంటి మమత -తిరుమల్ పత్తిపాక సర్పంచ్ లావుడ్యా సామ్యా,ఉపసర్పంచ్ మాలి బిక్షపతి,ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ లావుడ్యా తిరుమల్ పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణకోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, సుధాకర్ రెడ్డి చల్లా శ్రీపాల్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కొత్తపల్లి రత్నం,మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ మాజీ ఎంపీటీసీ మచ్చ వీరన్న, ఎన్ఎస్ యుఐ బోడ శ్రీకాంత్ కొనిజెటి బిక్షపతి బాల్నే ప్రశాంత్, తొపనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కూనూరు లక్ష్మణ్



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 22:** శ్రీపరాభవ ఉగాది సందర్భంగా వెల్లంకిలోని ఆచార్య కూరెళ్ళ గ్రంథాలయంలో కవి సమ్మేళనంతో పాటు "కూరెళ్ళ విఠలాచార్య సాహిత్యం-నవలోచనం'' అను పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కూనూరు లక్ష్మణ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య సంపాదకత్వంలో వెలువడిన "కూరెళ్ళ సాహిత్యం-సమాలోచనం" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆచార్య కూరెళ్ల సాహిత్యం పై డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సదస్సుకు సంబంధించిన వ్యాసాలను ఒక పుస్తకంగా తీసుకురావడం ఎంతో సంతోషించదగ్గ విషయమని అన్నారు. డాక్టర్ కూరెళ్ళ సమగ్ర సాహిత్యానికి ఈ పుస్తకం నిలువుటద్దం పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య పల్లెల్లో ఉంటూ తన ఇంటినే గ్రంథాలయంగా మార్చి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి వ్యక్తియని, ఎంతోమందికి ఆదర్శప్రాయులని అన్నారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న 40 మంది కవులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య, పుస్తక సంపాదకులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, మహిళాభారతి అధ్యక్షులు డాక్టర్ దాసోజు పద్మావతి, కార్యక్రమ సమన్వయకర్త, యాదాద్రి భువనగిరి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, కూరెళ్ల గ్రంథాలయం అధ్యక్ష కార్యదర్శులు భోగోజు గోవర్ధనాచారి, కూరెళ్ళ నర్మద తోపాటు పలువురు సాహితీవేత్తలు కవులు పాల్గొన్నారు.




# మండల కేంద్రంలోని పరిశుద్ధ లూకా దేవాలయం కూ 82 సంవత్సరాల వేడుకలు

**- టీబీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 22:** వరంగల్ జిల్లా, నర్సంపేట డివిజన్లోని నెక్కొండ పట్టణ నడిబొడ్డున ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పక్కన 1933 లో గౌరవనీయులు రేవా జేపీ ఆరోను ఫాదర్,పాకాల ప్రాంతం అంతటిని ఒక మిషనుగా ఏర్పాటు చేసి, విద్య వైద్య వసతులతో ఒక చక్కటి పాఠశాల కొరకు5.29 ఎకరాల స్థలమును సంబంధించి అందులో మొదటగా ఫాదర్ బంగ్లా 1939 నిర్మాణం చేసి అందులోనే నివాసం ఉండి 1940 లో ఒక మిషన్స్ స్కూలును ప్రారంభించినారు.అందులో మొదటి తరము విద్యార్థులుగా సింగం లూక,కందిక షద్రకు, సింగం పాల్ రాజా రత్నాలు చెన్నూరు కరుణ బాష్పాకల మనమ్మ మరియు పసునూరి రాజరత్నాలు, అటు పిమ్మట విద్యా వైద్యమే కాక ఒక చక్కటి హాస్టల్ స్టాఫ్ క్వార్టర్స్ కట్టించి 25 మంది బాలురు 25 మంది బాలికలను పాకాల ప్రాంత నర్సంపేట నల్లవెల్లి, ఖానాపురం గూడూరు,చెన్నారావుపేట మండలాల నుండి ఎంపిక చేసి నెక్కొండ రైల్వే ప్రాంతము నందున హెడ్ క్వార్టర్ చేసుకుని తథానంతరము ఆధ్యాత్మికత క్రైస్తవమును గూర్చి బోధించుతూ 1945 సంవత్సరము వరంగల్ జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ ఆర్డిఓ ఆర్చి బిషప్ గ్లాడ్ స్టన్ కలెక్టర్ అమీర్ అలీ ఖాన్ లచే మార్చి 22 1945 లో పరిశుద్ధ లూకా దేవాలయము ప్రారంభించినారు. తథానంతరము పదిమంది వరకు బిషబులు ఇప్పటివరకు 40 మంది పాస్టర్లు 20 మంది వార్డెన్లు మెట్రిన్లు లచే దాదాపు 65వ సంవత్సరమునకు అనగా 2005 వరకు వేలాదిమంది బీదలు కులమతాలకు అతీతంగా దాదాపు 1000 మంది పైచిలుకు ఉన్నత విద్య వరకు లబ్ధి పొంది రాష్ట్ర కేంద్ర మరియు స్వచ్ఛంద సంస్థలలో అటెండర్ స్థాయి నుండి డిప్యూటీ కలెక్టర్ మరియు డిఎస్పి స్థాయి వరకు అదే వర్కర్ల నుండి వైద్యుల వరకు ఉన్నత ఉద్యోగములు చేసి బీద కుటుంబాల ఉన్నతకై కారణమైంది ఈ పరిశుద్ధలూకా దేవాలయం 5. 29 ప్రాంగణము ఇప్పటికే నెక్కొండలో వ్యాపార లావాదేవీలకు 20 ప్లస్ 20 సెటర్ల నిర్మాణము చేసి నెక్కొండ సుందరీకరణకు కారణమైనది ఇలా గత 81 సంవత్సరాలు ఎన్నో ఆర్థిక ఆరోగ్య మరియు ఆధ్యాత్మికతకు నిలయమైన ఈ ప్రాంగణము 81 సంవత్సరాలు పూర్తి చసుకుని 82వ సంవత్సరముకు వేడుక జరుపుకొనుచున్నది ,ఈ వేడుకకు స్థానిక పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ఉప సర్పంచ్ సింగం శ్రావణి, మరియు గ్రామ వార్డు సభ్యులు విచ్చేసి 82 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపినారు. పురాతనమైన ఈ చర్చికి సంపూర్ణ సహాయసహకారాలు అందించి ఇట్టి పవిత్ర స్థలమును రక్షించే పూర్తి బాధ్యత మాదే అని హామీ ఇచ్చారు.ఇది చర్చిపై ఎలాంటి ఆటంకాలు జరిపిన పూర్తి బాధ్యత మేమే తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వరంగల్ గ్రూప్ చైర్మన్ . రేవా. డా. ప్రవీణ్ సెక్రెటరీ. ఆరోనుగురువులు, సుప్రియ శ్రీనివాస్ నాయక్ ఈ పి ప్రసాద్ ఈ పాలు సహోదరు చైర్మన్ కే సంపత్ రామచందర్ వెంకన్న,మాణిక్యం దేవ భాస్కర్ రాము అరుణ్ ప్రవీణ్ కళాకర్ శ్రీకాంత్ కన్నిలు పాల్గొన్నారు.మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# " ఫిజిక్స్ వాలా" అవగాహన సదస్సుకు విశేష స్పందన

**ప్రతి విద్యార్థికి సక్సెస్ అందించడమే ఫిజిక్స్ వాలా లక్ష్యం**

**హనుమకొండలో బ్రాంచ్ ఏర్పాటు చెయ్యడం సంతోషంగా ఉంది**

**తెలంగాణ సీఈవో డాక్టర్ ఇరుకుల్ల మునీందర్**




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ఇండియాలోనే ప్రథమ స్థానంలో ఉన్నటువంటి విద్యాసంస్థ ఫిజిక్స్ వాలా మేనేజ్మెంట్ హోటల్ హరిత కాకతీయ నందు ఫౌండేషన్,జేఈఈ,నీట్ పై ఏర్పాటు అవగాహనా సదస్సు కు విశేష స్పందన లభించింది.ఈ సదస్సుకు 400 మందికి పైగా విద్యార్థులు,తల్లిదండ్రులు హాజరైనారు.తెలంగాణ ప్రాంతానికి సంబంధించి సీఈవో అయిన డాక్టర్ ఇరుకుల్ల మునీందర్ మాట్లాడుతూ... 20 రాష్ట్రాలలో 200 బ్రాంచ్ లతో దేశంలోనే అగ్రస్థానంలో విద్యావ్యవస్థలో కొనసాగుతూ మన హనుమకొండ పట్టణంలో కూడా ( ఆఫ్లైన్లో) ప్రత్యక్ష తరగతుల కోసం బ్రాంచ్ ని ఏర్పాటు చేయబోతుంది అని తెలుపుటకు సంతోషిస్తున్నామని అన్నారు.బాగా చదువుకొని ఉన్నతమైన స్థితికి ఎదగాలనే కాంక్ష ఉన్న ఏ విద్యార్థి నైనా సక్సెస్ చేయాలి అనే ఉద్దేశంతో ఫిజిక్స్ వాలా ని ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ ప్రోగ్రాం లో భాగంగా అన్ని క్లాస్ రూములు డిజిటల్ బోర్డ్స్ తో పాటు ఏసీ క్లాస్ రూమ్లను కలిగి,ప్రతి క్లాసులో టీచింగ్ చేసిన లెక్చర్ని రికార్డింగ్ చేసి ప్రతి స్టూడెంట్ కి అదే రోజు పిడబ్ల్యూ ఆప్ లో అప్లోడ్ చేయబడతాయి.తద్వారా ఏదైనా టాపిక్ విద్యార్థికి అర్థం కాకపోయినా కన్ఫ్యూజ్ అయిన మర్చిపోయినా రికార్డింగ్ లెక్చర్ని యాప్ లో వినడం ద్వారా పూర్తిగా నేర్చుకోగలుగుతాడు అని చెప్పారు. అకాడమిక్ డైరెక్టర్ అయిన డాక్టర్ ఆనంద్ రామన్... మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా విద్యావ్యవస్థలో ఎన్నో వేల మంది సాధారణ విద్యార్థులను కూడా ఐఐటి నీట్ లలో ఉత్తమ ర్యాంకులు సాధించే విధంగా ప్రోగ్రాం చేసి అది విద్యార్థుల చేత వర్క్ చేయించడం ద్వారా అద్భుత ఫలితాలు సాధింప చేశామని తెలిపారు.అసిస్టెంట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి..మాట్లాడుతూ చారిత్రాత్మక వరంగల్ పట్టణంలో ఫిజిక్స్ వాలా ను ఏర్పాటు చేయటం ఈ ప్రాంత విద్యార్థులకు జాతీయస్థాయిలో చాలా అలవోకగా విజయం సాధించడానికి ఈ సంస్థ తోడ్పడుతుందని తెలిపారు.ఏ విద్యార్థికి అయినా ఇంటర్మీడియట్ దశ చాలా కీలకమని ఈ దశలో రెండు సంవత్సరాలు తమ సమయాన్ని పర్ఫెక్ట్ గా సద్వినియోగం చేసుకుంటే అద్భుత ఫలితాలు సాధించవచ్చు అని చెప్పారు.8, 9, 10 తరగతుల విద్యార్థుల కొరకు పర్ఫెక్ట్ ఫౌండేషన్ కోచింగ్ తోబాటు ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెండు సంవత్సరాల ఐఐటి జేఈఈ కోచింగ్ తో పాటు వివిధ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి ఐఐటీ నీట్ లో సీట్ రాని విద్యార్థులకు లాంగ్ టర్మ్ కోచింగ్ కూడా ఇవ్వబడుతుందని తెలిపారు.ఈ ప్రోగ్రాం కి హాజరై విజయవంతం చేసిన విద్యార్థులకు,తల్లిదండ్రులకు, అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# బొక్కల గడ్డ ఈద్గా లో రంజాన్ నాటి వాగ్వాదం రాజకీయం చేయొద్దు: మోతవలి మొహమ్మద్ ఫరత్ మోయుద్దిన్ పాషా



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ మచిలీ బజార్ నివాసం ఉంటున్న మొహమ్మద్ ఫరత్ మోయుద్దిన్ పాషా ఎలక్ట్రిషియన్, వృత్తి చేసుకుంటూ బొక్కల గడ్డ లోని దిగ్గాలో వంశపారంపర్యంగా వస్తున్న మోతావలి పనిని చేస్తున్నాడు. ఈ క్రమంలోనే జరిగిన చిన్న వాగ్వాదాన్ని సాకుగా చూపి ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారని చెప్పాడు. వివరాల్లోకి వెళితే బొక్కల గడ్డ ఈద్గా లో రంజాన్ పండుగ రోజు జరిగిన వాగ్వాదం రాజకీయం చేయడం సరి అయినది కాదని నియోజకవర్గ శాసనసభ్యునికి ఎలాంటి సంబంధం లేదని మోతవలి మొహమ్మద్ ఫరత్ మోయుద్దిన్ పాషా తెలిపారు. ఈ సందర్భంగామొహమ్మద్ ఫరత్ మోయుద్దిన్ పాషా మాట్లాడుతూ...బొక్కలగడ్డ ఈద్గాకి మోతవాలిగా మా తాత ముత్తాతల నుంచి మేము వారసత్వంగా చేస్తున్నాము.అని ఫరత్ మోయునద్దిన్ అయినా నేను 2019 సంవత్సరం నుండి మోతవలిగా చేస్తున్నానని తెలిపారు.

ప్రతి రంజాన్ పండుగకి ఈద్గా లో అన్ని ఏర్పాట్లు చూసుకోవడం జరుగుతుంది.అదే క్రమంలో ఈ రంజాన్ పండుగ సందర్భంగా బొక్కల గడ్డ ఈద్గా లో అన్ని ఏర్పాట్లు చేసిన తర్వాత,ప్రార్థనలు అయిపోయిన తర్వాత సమయం సుమారు 12-30 గంటలకి ఫరత్ తోపాటు అతని ఇద్దరు కుమారులు ఇర్ఫాన్ మొయినుద్దీన్,రిజ్వాన్ మొయినుద్దీన్ లతోపాటు కమిటీ సభ్యులైన ఇబ్రహీం మున్నా యొక్క కొడుకులు అయినా నోమన్,ఇర్ఫాన్ ఇద్దరు ఉన్నారు.వాళ్లతో పాటు మసీదు పెద్దలైన ఇద్దరు బాబాలు అక్కడే ఉన్న సమయంలో అందరితో కలిసి మేము వచ్చిన డబ్బులు లెక్కలు చూసుకుంటుండగా అంతలో ఫరత్ చేసిన లెక్కలు కమిటీ వాళ్లకు చెప్పి,నాకు రావాల్సిన డబ్బులు ఇవ్వమని అడుగగా, అంత ఎందుకు అవసరం లేదు తక్కువ ఇస్తామని చెప్పగా మాటల సందర్భంగా మీరు కమిటీ వాళ్లు ఈ భూమిని దర్గాని కబ్జా చేయాలని చూస్తున్నారు అని నేను వారితో అనగా అంతలో నోమన్ యొక్క బాబాయ్ అయిన బాబా అను వ్యక్తి అసలు నువ్వు ఎవరు నీ మోతవల్ కి ఏం ప్రూఫ్ ఉంది అని గొడవ చేస్తూ ప్రార్థనలు అవుతుంటే పోలీసు వాళ్ళను ఎందుకు పిలుచావు,అని వాగ్వాదం చేస్తూ అంతలోనే నోమన్,

అతనితోపాటు ఇర్ఫాన్ ఇద్దరు కలిసి ఫరత్ ను అడ్డుకొని ఉన్నపలంగా నన్ను చేతులతో నా ముఖంపై, మూతిపై పిడుగుద్దులు గుద్దుతు రక్తం కారేలా గాయాలు చేసినారు, అదేవిధంగా అడ్డువచ్చిన నా కొడుకులిద్దరినీ వారిద్దరూ కలిసి ఇష్టం వచ్చినట్లు ఎక్కడ పడితే కొట్టి కింద పడేయగా రిజ్వాన్ మొయినుద్దీన్ కి కిందపడిపోగా ఎడమ చేతి వేళ్ళకి, ఎడమ కాలికి కూడా గాయలు అయినవి,ఇర్ఫాన్ మొయినుద్దీన్‌ని నెట్టి వేయగా ఎడమ మోకాలుపై గాయమైనది. కావున రంజాన్ పండుగ ఈద్గాలో అరేంజ్మెంట్ చేసిన లెక్కల గురించి మాట్లాడుతుండగా కావాలని మాతో గొడవ పెట్టుకుని,నన్ను అడ్డుకొని, నన్ను ఇష్ట రీతిన ముఖంపై, ముక్కుపై, మూతిపై కొట్టి గాయాలు చేసి, అడ్డువచ్చిన కొడుకులిద్దరిని కూడా కొట్టి గాయపరిచి,మళ్లీ కమిటీ గురించి మాట్లాడితే చంపేస్తామని బెదిరించిన వాళ్ళందరిపై నోమాన్, ఇర్ఫాన్,బాబా లపై చట్టరీత్యా చర్య తీసుకొని మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

# ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవం నిర్వహణ

**• పర్యావరణ సంరక్షణపై కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పిలుపు**








**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం అటవీ శాఖ,హనుమకొండ జిల్లా ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ అటవీ దినోత్సవాన్ని కాకతీయ జూలాజికల్ పార్క్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా జిల్లా అటవీ శాఖాధికారి బి.లావణ్య,ఫారెస్ట్ కాంప్లెక్స్ సుబేదారి నుంచి కాకతీయ జూలాజికల్ పార్క్ వరకు నిర్వహించిన మోటార్ సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పర్యావరణ పరిరక్షణపై ప్రాధాన్యతను వివరించారు. అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,దాని కోసం అడవులకు వెళ్లాల్సిన అవసరం లేదని,ఇళ్ల పరిసరాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. మట్టి పాత్రల్లో నీరు,ఆహారం ఉంచడం ద్వారా పక్షులు,జీవజాలానికి సహాయపడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు,ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ క్యూరేటర్ బి.మయూరి,ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యులు ఇందారం నాగేశ్వర్ రావు,చెలుపూరి శ్యామ్ సుందర్,పిట్టల రవి బాబు,కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ తిప్పని రాధిక,జిల్లా అటవీ శాఖ సిబ్బంది,జూ పార్క్ సెక్షన్ ఆఫీసర్లు సూరిదాస్,శివ కుమార్,బీట్ ఆఫీసర్లు శారద,శ్వేత,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో 'హ్యాపీ సండే' సందడి

**• ప్రజలతో కలిసి ఆనందోత్సాహాలు**






**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి22:** షాద్‌నగర్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా "హ్యాపీ సండే " కార్యక్రమం గౌరవ చైర్మన్ బస్వం అధ్యక్షతన మినీ స్టేడియంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా యోగా, కరాటే, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించి ప్రజలను ఆకట్టుకున్నారు. యోగా గురువులు ఆరోగ్యంపై అవగాహన కల్పించగా, షాద్ నగర్ లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ విద్యార్థులు కరాటే బృందం తమ ప్రతిభతో అలరించింది. ఈ కార్యక్రమంలో గౌరవ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నృత్య కళాకారులు, మిమిక్రీ ఆర్టిస్టులు తమ ప్రదర్శనలతో సందడిని మరింత పెంచారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన ప్రజలు 'హ్యాపీ సండే'ను ఆనందంగా, ఉత్సాహంగా గడిపారు. ప్రజలకు వినోదంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమం విజయవంతమైందని షాద్‌నగర్ పురపాలక సంఘం కమిషనర్ సునీత రెడ్డి తెలిపారు.

# పేదలకు వరం సీఎం సహాయనిధి: ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**• 34 మంది లబ్ధిదారులకు రూ. 9.60 లక్షల చెక్కుల పంపిణీ**

**• నియోజకవర్గ సంక్షేమమే మా లక్ష్యం: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**తొలి అక్షరం/కొడకండ్ల మార్చి 22:** ఆపదలో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక గొప్ప భరోసాగా నిలుస్తుందని పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి అన్నారు. ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కొడకండ్ల మండలానికి చెందిన 34 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 9,60,000 (తొమ్మిది లక్షల అరవై వేల రూపాయలు) విలువైన సీఎం సహాయనిధి చెక్కులను ఆమె స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. అనారోగ్యం మరియు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నప్పుడు, ఆ ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ఈ పథకం ద్వారా అండగా ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా తాము నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. తమకు ఆర్థిక సాయం అందేలా చొరవ చూపిన ఎమ్మెల్యే గారికి, సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రికి లబ్ధిదారులు ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, కొడకండ్ల, సర్పంచ్ దూలం మమత, పాకాల సర్పంచ్ అనూష యుగంధర్ రెడ్డి, పాలకుర్తి అధ్యక్షులు రాజేష్ నాయక్, నిలిబండ తండ సర్పంచ్ రాకేష్ నాయక్, మైదం చెరువు తండా సర్పంచ్ సోనియా నరేష్, జంపాల శ్రీనివాస్, సునీల్ రెడ్డి, మురారి శెట్టి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల కోసం జీవకోటికి ప్రాణాధారమైన నీటిని పొదుపు చేద్దాం

**పర్యావరణ వేత్త ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాకూర్,కోడిమాల శ్రీనివాసరావు**




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** 34వ "ప్రపంచ నీటి దినోత్సవం" సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో నీటి పొదుపుపై అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూత్ ఫర్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోడిమాల శ్రీనివాసరావు,ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి మంచినీటి ప్రాముఖ్యత పై ప్రజలకు వివరిస్తూ ఐక్యరాజ్య సమితి ఈ సంవత్సరము "నీరు మరియు లింగ సమానత్వం," నీరు ప్రవహించే చోట సమానత్వము పెరుగుతుందని,నీరు అందరికీ సమానంగా అందితే సమాజంలో సమానత్వము,ఐక్యత పెరుగుతాయని,నీరు జీవకోటికి ప్రాణాధారం నీరు లేనిదే జీవం లేదు మనకు లభిస్తున్న నీటిలో మూడు శాతం మాత్రమే అందులో 0.3 నీరు మాత్రమే త్రాగుటకు అనుకూలమైనది మిగతా నీరు అంతా ధ్రువ ప్రాంతాల్లో ఘన రూపంలో ఉందని మిగతా 97% అంతా సాగుకు,త్రాగుటకు ఉపయోగకరము కానీ నీరని ఉన్న నీటిని పొదుపుగా వాడి భవిష్యత్ తరాల కోసం పొదుపు చేయాలని ప్రతి వర్ష బొట్టును సంరక్షించాలని,అలాగే నీటి వృధాను అరికట్టాలని జలమే సకల ప్రాణులకు జీవాధారంనీరు లేకుంటే మానవ మనుగడ ఊహించలేం కావున ప్రతి ఒక్కరం జల సంరక్షణ కోసం పునరంకితం కావాలని కోడిమాల శ్రీనివాసరావు,రతన్ సింగ్ ఠాగూర్ అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సొసైటీ బాధ్యులు దేవిశ్రీప్రసాద్,నీరజ్, రుత్విక్, విష్ణు,రోహిత్, అర్జున్ కార్తికేయ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం : మొండ్రాయి సర్పంచ్ గునిగంటి వెంకన్న

**తొలి అక్షరం/కొడకండ్ల మార్చి 22:** ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సర్పంచుల మరియు కౌన్సిలర్ల అభినందన సన్మాన సభ అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొండ్రాయి గ్రామ సర్పంచ్ గునిగంటి వెంకన్న గారిని సంఘం ప్రతినిధులు శాలువా మరియు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకన్న మాట్లాడుతూ.. మనమంతా ఐక్యమత్యంతో ఉండి, ఏ గ్రామాలైతే అభివృద్ధిలో వెనుకబడి ఉన్నాయో, వాటిని గుర్తించి ప్రాధాన్యత క్రమంలో ముందుకు తీసుకెళ్లాలి. ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో నిలవాలన్నదే మన ధ్యేయం కావాలి, అని పేర్కొన్నారు. ఒకే ఉమ్మడి కుటుంబంలా కలిసి పనిచేస్తూ సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో మర్రి సుధాకర్, దీకొండ నరసింహారావు, అనుముల శ్రీనివాసరావు, గునిగంటి రంగారావు, పుస్కూరి దేవేందర్ రావు మరియు ఉమ్మడి జిల్లా వెలమ సంక్షేమ సంఘం సభ్యులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వల్మిడి సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహిద్దాం: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**- అధికారులతో సమీక్షా సమావేశం;**

**బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ పస్తం),మార్చి 22:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వల్మిడి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవస్థాన అధికారులు, నూతన కమిటీ సభ్యులతో కలిసి ఆమె ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ నెల 27వ తేదీన జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణమహోత్సవానికి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా పక్కా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తుల కోసం క్రమపద్ధతిలో క్యూలైన్లు, చలువ పందళ్లు, తాగునీరు మరియు పార్కింగ్ సౌకర్యాలను కల్పించాలి అని, ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించాలి అని, భద్రతా పరంగా పోలీసు శాఖ సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి అని , అత్యవసర సేవల కోసం వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని. అలాగే 2026 సంవత్సరపు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఆవిష్కరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి, భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించేలా ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలి అని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, నూతన కమిటీ సభ్యులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# కుటుంబ కలహాలతో వివాహిత హత్య

**మృతురాలి రెండవ భర్త నర్సింలు**

**హత్య చేసినట్లు అనుమానం**

**కేసు వివరాలను వెల్లడించిన పోలీసులు**







**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి22:** ఒక వ్యక్తితో వివాహం జరిగింది, ఇద్దరి మధ్య కుటుంబ కలహాలు మొదలయ్యాయి, ఇద్దరు విడిపోయారు, అనంతరం వేరొక వ్యక్తితో పరిచయం ప్రేమగా మారి అతని వివాహం చేసుకున్న అక్కడ కూడా ఏర్పడ్డ కుటుంబ కలహాలు హత్యకు దారితీసాయి. షాద్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మార్చ్ 22 2026వ తేదీ ఉదయం సుమారు 08:15 గంటలకు రంగారెడ్డిగూడెం గ్రామ నివాసి శ్రీమతి పోతుల కరుణమ్మ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం తన రెండవ కుమార్తె శోభకు సుమారు 10 సంవత్సరాల క్రితం డి.రాజుతో అను వ్యక్తితో వివాహం జరిపించగా, వారికి ఏడు సంవత్సరాల వయసు గల మహేందర్ అనే కుమారుడు ఉన్నాడని, కుటుంబ కలహాలు కారణంగా, రాజు మరియు శోభ విడిపోయినారని, అదే సమయంలో కోయిల్‌కొండకు చెందిన నర్సింలు అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి ఆ పరిచయం కాస్త ప్రేమగా మారి సుమారు 4 సంవత్సరాల క్రితం నరసింహ మరియు శోభ వివాహం చేసుకున్నారని వారిద్దరికీ మమత అనే రెండున్నర సంవత్సరాల ఒక పాప ఉందని,ఇటీవలి కొన్ని నెలలుగా శోభ మరియు నర్సింలు మధ్య తరచూ వివాదాలు జరుగుతూ ఉండటంతో, శోభ తన పుట్టింటికి తిరిగి వచ్చిందని, ఈ సందర్భంలో నర్సింలు మద్యం సేవించి వచ్చి తరచూ గొడవలు చేసేవాడని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. అయితే మార్చి 21 2026 రోజున ఉదయం సుమారు 10:00 గంటలకు, నర్సింలు శోభకు ఫోన్ చేసి తన కుమారుడికి సైకిల్ ఇస్తానని చెప్పడంతో, శోభ తన కుమార్తె మమతతో కలిసి అతనిని కలవడానికి మహబూబ్‌నగర్ వెళ్లిందని, తదుపరి మార్చ్ 22 2026వ తేదీ ఉదయం సుమారు 6 గంటల 30 నిమిషాలకు దేవునిపల్లి గ్రామస్థుడు ఎరుకలి గోవిందు పొలం పనికి వెళ్తుండగా గ్రామ శివారులో దస్తయ్య పొలంలో శోభ శవమై కనిపించగా వెంటనే అట్టి సమాచారాన్ని శోభ వాళ్ళ అమ్మకి చెప్పగా వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వగా పోలీసు వారు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గుర్తించి దర్యాప్తు ప్రారంభించినారు . గ్రామ సర్పంచ్ తెలిపిన ప్రకారం, తేదీ 21.03.2026 సాయంత్రం సుమారు 16:35 గంటలకు, శోభ మరియు నర్సింలు తనకు ఫోన్ చేసి వారి కుమారుడి సైకిల్ గురించి అనే విషయం పై మాట్లాడినట్లు వెల్లడించారు. ఈ సంఘటనలో, నర్సింలు శోభ తలపై దాడి చేసి హత్య చేసినట్లు ఫిర్యాదురాలు వ్యక్తం చేస్తూ, ఇట్టి విషయంపై షాద్ నగర్ పోలీస్ ఇన్స్పెక్టర్ కె సీతారాం కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేసినారు. సంఘటన స్థలాన్ని డిసిపి శిరీష ఏసిపి లక్ష్మీనారాయణ సందర్శించారు.

# తెలుగుదేశం ఆవిర్భావంతోనే వెలుగు బీజం

**షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు**




**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 22:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే తెలుగు ప్రజలకు అభివృద్ధి దిశగా వెలుగు బీజం పడిందని,నందమూరి తారక రామారావు మరియు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రెండు తెలుగు రాష్ట్రాలు ప్రగతి పథంలో ముందుకు సాగాయని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు పేర్కొన్నారు.ఆదివారం షాద్‌నగర్ పట్టణంలోని తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ నెల 29న జరగనున్న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 1982లో ఎన్టీఆర్ పార్టీ స్థాపించి ప్రజా సంక్షేమానికి పునాది వేశారని గుర్తుచేశారు.ఎన్టీఆర్ పాలనలో పేదల సంక్షేమం దృష్ట్యా రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టి ఆకలి సమస్యను తగ్గించారని అన్నారు. తెలంగాణలో పట్వారీ పటేల్ వ్యవస్థలను రద్దు చేసి మండల వ్యవస్థను అమలు చేయడం ద్వారా పాలనను ప్రజలకు చేరువ చేశారని చెప్పారు.విద్య అందరికీ చేరాలనే లక్ష్యంతో గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం, వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి చర్యలు ఆయన దూరదృష్టికి నిదర్శనమని తెలిపారు.అలాగే పార్టీ మారే నేతలు పదవులకు రాజీనామా చేయాలనే రాజకీయ సంస్కృతిని ఎన్టీఆర్ తీసుకువచ్చారని పేర్కొన్నారు. జనతా వస్త్రాలు, పక్కా గృహాల నిర్మాణం వంటి పథకాలతో సామాన్యులకు ఊరట కల్పించారని అన్నారు.ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.**అన్న మార్గంలో బాబు** ఎన్టీఆర్ మార్గంలోనే చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతూ అభివృద్ధికి కొత్త దిశ చూపారని బక్కని తెలిపారు.జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లి గ్రామాభివృద్ధికి తోడ్పడ్డారని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థుల హాజరు పెరిగి చదువులపై ఆసక్తి పెరిగిందని చెప్పారు.సచివాలయంలో పెండింగ్ ఫైళ్లను స్వయంగా పరిశీలించి పరిష్కరించడం ఆయన ప్రత్యేకతగా పేర్కొన్నారు.ప్రస్తుతం తెలంగాణలో టీడీపీకి సుమారు 1.75 లక్షల సభ్యత్వం ఉందని, ఇందులో యువత ఎక్కువగా చేరడం పార్టీకి బలాన్ని చేకూరుస్తోందని వెల్లడించారు. ఎన్టీఆర్, చంద్రబాబు ఆశయాలను తెలంగాణలో అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.**రేవంత్ రెడ్డి నిర్ణయానికి మద్దతు** మూసీ నది ప్రక్షాళనకు సీఎం అనుముల రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని బక్కని నరసింహులు అభినందించారు.ఒకప్పుడు ముచుకుందా నదిగా పిలవబడిన మూసీని శుభ్రపరిచే చర్య మంచి కార్యక్రమమని, రాజకీయ భేదాలు ఉన్నప్పటికీ ఈ విషయంలో తాను పూర్తి మద్దతు ఇస్తానని తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ నేతలు అన్మారి వెంకటయ్య, కుమార్ గౌడ్, గంధం ఆనంద్, అంజయ్య, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై ఆదేశాలతో కానిస్టేబుల్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ

- ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి
- కారుకు సీటు బెల్ట్ తప్పనిసరి: కానిస్టేబుల్ లక్ష్మణ్



**తొలి అక్షరం/పినపాక, మార్చి 22:** పినపాక మండలం సీతారాంపురం గ్రామం వద్ద ఏడుల్ల బయ్యారం ఎస్ఐ సురేష్ ఆదేశాలతో కానిస్టేబుల్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలనీ, అలాగే పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ చలాన్లు వెంటనే చెల్లించాలన్నారు.ట్రాఫిక్ నియమాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రమాదాలను నివారించేందుకు ప్రజలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు గంగరాజు, రాజేష్, శ్రీకాంత్, ప్రభాకర్ తదితరులు తనిఖీల్లో పాల్గొన్నారు.

# క్రిస్టియన్ కాలనీలో గ్రౌండ్ వాటర్ పొల్యూషన్

- నీటి కోసం పోరాటం చేస్తున్న ప్రజలు
- అపరిశుభ్రత నీటితో అనారోగ్యాల పాలవుతున్నామని ఆవేదన
- గ్రౌండ్ లెవెల్ పొల్యూషన్ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి




**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి22:** షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని క్రిస్టియన్ కాలనీలో భూగర్భ జలాల కలుషితంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తూ సమస్యకు తక్షణ పరిష్కారం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం...క్రిస్టియన్ కాలనీలో గ్రౌండ్ వాటర్ పూర్తిగా కలుషితం కావడంతో తాగునీరు మాత్రమే కాదు, రోజువారీ అవసరాలకే కూడా అనుకూలంగా లేకపోయింది.గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో చివరకు మీడియాను ఆశ్రయించారు. మిషన్ భగీరథ నీరు కేవలం రెండు గంటలు మాత్రమే రావడంతో సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రత్యామ్నాయంగా బోరు నీటిని ఏర్పాటు చేసుకుందామని అనుకుంటే అది పూర్తిగా పొల్యూషన్ తో కెమికల్ రసాయనాలతో అనారోగ్యాలకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితం సజావుగా సాగాలంటే స్వచ్ఛమైన నీరు అవసరం.కానీ ప్రస్తుతం మాకు లభిస్తున్న నీరు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోందని కాలనీ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కలుషిత నీటిని ఉపయోగించడం వల్ల చర్మవ్యాధులు, జ్వరాలు వంటి సమస్యలు పెరిగిపోయాయని వారు చెబుతున్నారు. ఇప్పటికే అనేక కుటుంబాలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నాయని,చికిత్స ఖర్చులు భరించలేని స్థితికి చేరుకున్నామని తెలిపారు.మధ్యతరగతి కుటుంబాలు తమ సంపాదనలో పెద్ద భాగాన్ని ఆరోగ్య పరిరక్షణకే ఖర్చు చేయాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. ఎన్నికల సమయంలో నాయకులు వాగ్దానాలు చేస్తూ తరచూ వస్తారని, కానీ గెలిచిన తర్వాత ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని తీవ్రంగా విమర్శించారు.ఇప్పటికే ఈ సమస్య క్రిస్టియన్ కాలనీలో తీవ్రరూపం దాల్చగా, రాబోయే రోజుల్లో సమీపంలోని రాఘవేంద్ర కాలనీ తదితర ప్రాంతాలకు కూడా విస్తరించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో నిపుణుల బృందంతో భూగర్భ జలాల నాణ్యతను పరీక్షించి, దీర్ఘకాలిక పరిష్కారం తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నీరు జీవానికి ఆధారం అదే కలుషితమైతే జీవనం సంక్షోభంలో పడుతుంది. దీనిపై ఉన్నత అధికారులు స్పందించి తమ సమస్యకు పరిష్కారం చూపాలని వేడుకుంటున్నారు. లేనియెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనల చేపడతామని హెచ్చరించారు.

# ప్రమాదమే ఓ శిక్ష.. హెల్మెట్‌తో ప్రాణ రక్ష..

- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
- వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేసిన కేకే కృష్ణ..
- మోత్కూరి జంగయ్య దశదినకర్మ రోజున కార్యక్రమం..






**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి22:** రోడ్డు ప్రమాదం అనేది ఆయా కుటుంబాలకు పెద్ద శిక్ష.. అలాంటి శిక్ష భవిష్యత్తులో ఎవరికీ ఉండకూడదు.. హెల్మెట్ ద్వారా ప్రాణ రక్షణ పొందాలి.. అనే సందేశానికి తన సేవను జోడించి కాంగ్రెస్ యువ యువ నాయకుడు కేకే కృష్ణ వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేయడం అభినందనీయమని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కొనియాడారు. కొందుర్గు మండలం వెంకిర్యాల గ్రామంలో యువ నాయకుడు సామాజికవేత్త కేకే కృష్ణ తన మామ మోత్కూరు జంగయ్య దశదినకర్మను పురస్కరించుకొని సోమవారం గ్రామంలో 600 హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి సీనియర్ నేతలు మామిడి శ్యాంసుందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై హెల్మెట్లను అందించారు. మొత్తం 600 మంది వాహనదారులకు ఈ హెల్మెట్లను అందజేసి అభినందనలు అందుకున్నారు కేకే కృష్ణ.**దొరకునా ఇటువంటి సేవ..: మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి..**సేవలు చేయాలన్నా, డబ్బులు ఖర్చు చేయాలన్నా ఆలోచన ఉండాలని అలాంటి ఒక చక్కని ఆలోచనతో వాహనదారుల ప్రాణ రక్షణకు నడుము బిగించిన కేకే కృష్ణ అభినందనీయుడని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి అన్నారు. హెల్మెట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మోత్కూరు జంగయ్య లాంటి మంచి వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమని అన్నారు. అలాంటి పరిస్థితి మరో వాహనదారుడికి రాకూడదనే ఉద్దేశంతో కేకే కృష్ణ ఒక చక్కని నిర్ణయం తీసుకున్నారని అభినందించారు. ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా యువ నాయకుడుగా గుర్తింపు పొందుతున్న కేకే కృష్ణ భవిష్యత్తులోనూ ఇదే వరవడిని కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. ఆయనకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉంటుందని అన్నారు. మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచ్ జాకారం చంద్రశేఖర్ తదితర నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అన్నంపల్లి గ్రామంలో విజయవంతంగా ఉచిత వైద్య శిబిరం



- భూక్య జంపన్న సేవలకు ప్రజల ప్రశంసలు



**తొలి అక్షరం/ములుగు జిల్లా,మార్చి 22:** ములుగు జిల్లా అన్నంపల్లి గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో, శారద హాస్పిటల్ సహకారంతో డాక్టర్ ప్రశాంత్ గారి నేత్రత్వంలో డాక్టర్ ల బృందం డాక్టర్ రవళి గారు, నవీన్ గారు, చందన గారు స్టాఫ్ నర్సి, పవన్ గారు,నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరం గ్రామంలో విశేష స్పందనను రాబట్టింది.ఈ శిబిరంలో సుమారు 240 మంది గ్రామస్తులు పాల్గొని వైద్య సేవలను పొందారు. బీపీ, షుగర్ తదితర పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వైద్యుల సూచనల మేరకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు పరిమితంగా ఉండటంతో ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేసింది.


ఈ కార్యక్రమం ద్వారా భూక్య జంపన్న మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. పదవి లేకపోయినా ప్రజల సమస్యలను అర్థం చేసుకుని ముందుండి సేవలు అందించడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది. గ్రామస్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ స్వయంగా శిబిరం నిర్వహించడం ఆయన ప్రజల పట్ల ఉన్న కట్టుబాటును వెల్లడిస్తోంది .గ్రామస్తులు మాట్లాడుతూ, తమ గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఇదే తొలిసారి అని, భూక్య జంపన్నలాంటి నాయకులు ఉంటే గ్రామాల అభివృద్ధి సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. ఉచితంగా మందులు అందించడం, వైద్యుల సేవలను అందుబాటులోకి తీసుకురావడం నిజంగా అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటికే వేలాది మందికి సహాయం అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ గ్రామానికి వెళ్లి ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.మొత్తానికి, ఈ వైద్య శిబిరం ద్వారా భూక్య జంపన్న ప్రజానాయకుడిగా మరోసారి తన ముద్రను చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో జంపన్న గారితో పాటు రాజ్ కుమార్ గారు,భూక్య కళ్యాణ్ నాయక్ గారు, సతీష్ గారు, స్వామి గారు, అఖిల్ గారు, పోరిక బాలు గారు,మంగు గారు, గణేష్ గారు, పోరిక వంశీ గారు శిరీష్ గారు గ్రామ పెద్దలు యువకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడిగా సాగిపో..

**షాద్ నగర్ డివిజన్ పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు పాతూరి వెంకట్రావు**

**చటాన్ పల్లి కౌన్సిలర్ నందారం అశోక్ యాదవ్‌ను అభినందించిన పాతూరి**




**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి22:** నీతి నిజాయితీ నిబద్ధతతో ప్రజానాయకుడిగా సాగిపోవాలని భవిష్యత్తులో మరెన్నో పదవులు అలంకరించాలని షాద్ నగర్ డివిజన్ పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు పాతూరి వెంకట్రావు అన్నారు. ఆదివారం షాద్ నగర్ పట్టణంలోని పాతూరి వెంకట్రావు స్వగృహంలో ఆయనను చటాన్ పల్లి బిఆర్ఎస్ కౌన్సిలర్ నందారం అశోక్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కౌన్సిలర్ గా భారీ మెజార్టీతో గెలుపొందాక ఆయన పాతూరి వెంకట్రావు ఆశీస్సులను తీసుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ ను శాలువాతో పాతూరి సన్మానించారు. ఈ సందర్భంగా పాతూరి మాట్లాడుతూ.. చిన్న వయసులో గురుతరమైన బాధ్యతలు చేపట్టావని, భవిష్యత్తులో కూడా మరిన్ని పదవులు అలంకరించే విధంగా మంచి రాజకీయ నిర్మాణం జరగాలని వెంకటరావు సూచించారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన నిజాయితీతో నిబద్ధతగా ప్రజలకు సేవలు అందించాలని ప్రజా నాయకుడిగా వెలుగొందాలని ఆయన ఆశీర్వదించారు. అనంతరం అశోక్ యాదవ్ మాట్లాడుతూ.. తనకంటూ ఒక దిశ దశ ఉందని రాజకీయాల్లో నిబద్ధతగా ఉండాలన్న పట్టుదల ఉందని ఎన్ని కష్ట నష్టాలు ఎదురైన మంచి నాయకుడిగా ఎదిగే ప్రయత్నం చేస్తానని అశోక్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పేపర్ శివ సుదర్శన్ నక్కల మహేష్ గౌడ్ హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ఏంటండీ మీరు మరీ అందంగా ఉన్నారు

బుల్లితెరపై సీరియల్ తారలకు ఏ రేంజ్ క్రేజ్ ఉంటుందో చెప్పక్కర్లేదు. ప్రతి రోజూ టీవీల్లో వచ్చే సీరియల్ నటీనటులకు స్టార్ హీరోహీరోయిన్ల మాదిరిగా విపరీతమైన ఫాలోయింగ్ ఉంటుంది. ఈమధ్య కాలంలో సోషల్ మీడియాలో సీరియల్ తారలు చేసే హడావిడి గురించి తెలిసిందే. సీరియల్లో చీరకట్టులో పద్ధతిగా కనిపిస్తూ.. తమ నటనతో ఆకట్టుకుంటారు. కానీ ఇప్పుడు నెట్టింట మాత్రం గ్లామర్ ఫోటోషూట్లతో రచ్చ చేస్తున్నారు. మోడ్రన్ డ్రెస్సులలో గ్లామర్ ఫోటోషూట్లతో ఫాలోయింగ్ పెంచుకుంటున్నారు. పైన ఫోటోను చూశారు కదా.. అందులో కనిపిస్తున్న బ్యూటీని గుర్తుపట్టారా.. ?సీరియల్లో చీరకట్టులో పద్ధతిగా కనిపిస్తూ.. తమ నటనతో ఆకట్టుకుంటారు. కానీ ఇప్పుడు నెట్టింట మాత్రం గ్లామర్ ఫోటోషూట్లతో రచ్చ చేస్తున్నారు. మోడ్రన్ డ్రెస్సులలో గ్లామర్ ఫోటోషూట్లతో ఫాలోయింగ్ పెంచుకుంటున్నారు. పైన ఫోటోను చూశారు కదా.. అందులో కనిపిస్తున్న బ్యూటీని గుర్తుపట్టారా.. ?రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ ముద్దుగుమ్మ మంచి ఫ్యాన్ బేస్ ఉంది. చూడచక్కని రూపం.. అమాయకమైన నటనతో కట్టిపడేస్తుంది. సీరియల్ మీనా అలియాస్ అమూల్య గౌడ. ఈ సీరియల్ ద్వారా తెలుగు ఆడియన్స్ మదిలో మీనా గా చెరగని స్థానం సంపాదించుకుంది.రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ ముద్దుగుమ్మ మంచి ఫ్యాన్ బేస్ ఉంది. చూడచక్కని రూపం.. అమాయకమైన నటనతో కట్టిపడేస్తుంది. ఆ బ్యూటీ మరెవరో కాదు. గుండెనిండా గుడిగంటలు సీరియల్ మీనా అలియాస్ అమూల్య గౌడ. ఈ సీరియల్ ద్వారా తెలుగు ఆడియన్స్ మదిలో మీనా గా చెరగని స్థానం సంపాదించుకుంది.ఈ భామను అందరూ ముద్దుగా పూలగంప అని పిలుచుకుంటారు. సీరియల్లో నిత్యం చీరకట్టులో సింపుల్ బయట మాత్రం చాలా ట్రెండిగా కనిపిస్తుంది. సీరియల్లో చక్కగా చీర, తల్లో మల్లెపూలు పెట్టుకుని కనిపించే అమూల్య..



## రెట్రో లుక్‌లో తమన్నా మెరుపులు!

ప్రముఖ బ్రాండ్ 'తోరాణి' రూపొందించిన పోల్కా డాట్స్ చీరలో తమన్నా 70వ దశకపు బాలీవుడ్ శైలిని గుర్తు చేస్తూనే, దానికి ఒక మోడ్రన్ టచ్ ఇచ్చింది. వింటేజ్ లుక్‌లో ఆమె మెరిసిపోయిన తీరు ఫ్యాషన్ ప్రియులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఎలాంటి దుస్తులనైనా తనదైన శైలిలో క్యారీ చేయగల సామర్థ్యం తమన్నా సొంతం. సంప్రదాయ చీరకట్టులో రెట్రో గ్లామర్ పండించినా, ఆధునిక స్పోర్టీ లుక్‌లో మెరిసినా ఆమె స్టైల్ ఎప్పుడూ ట్రెండ్ సెట్టర్‌గానే ఉంటుంది.వింటేజ్ మ్యాజిక్..తమన్నా ధరించిన తోరాణి చీరలో మస్టర్డ్ ఎల్లో, ముదురు గులాబీ రంగుల కలయిక కనిపిస్తుంది. దీనిపై ఉన్న పెద్ద నల్లటి చుక్కలు పాతకాలపు బాలీవుడ్ ప్రింట్లను గుర్తుకు తెస్తున్నాయి. ఈ కలెక్షన్‌లోని చీరలు లగ్జరీ జార్జెట్ ఫ్యాబ్రిక్‌తో తయారవుతాయి. వీటిపై డిజిటల్ ఫ్లోరల్ ప్రింట్లు కూడా ఉంటాయి. దాదాపు రూ. 19,500 ధర కలిగిన ఈ చీరలు వేసవి కాలానికి ఎంతో సౌకర్యవంతంగా, తేలికగా ఉంటాయి. చీర ఒక ఎత్తయితే, ఆమె ధరించిన స్లీవ్‌లెస్, బ్యాక్‌లెస్ బ్లౌజ్ మరో ఎత్తు. వెనుక వైపు సున్నితమైన 'బో' ఆకారంలో ఉండే బ్లౌజ్, వింటేజ్ లుక్‌కు కాస్త బోల్డ్‌నెస్‌ను జోడించింది.దుస్తులు చాలా ఆకర్షణీయంగా ఉండటంతో, తమన్నా అలంకరణను చాలా తక్కువగా ఉంచుకుంది. భారీ ఆభరణాలకు వెళ్లకుండా కేవలం సున్నితమైన గాజులు, స్టేట్‌మెంట్ రింగ్స్ మరియు చిన్నపాటి ఇయర్ రింగ్స్‌తో సరిపెట్టింది. ఆమె జుట్టును ఒక పక్కకు వాల్చి, పెద్ద అలల తరహాలో స్టైల్ చేయడం వల్ల ఓల్డ్ స్కూల్ చార్మ్ స్పష్టంగా కనిపిస్తోంది.కేవలం చీరలోనే కాదు, అంతకుముందు తమన్నా లాంజ్ సెట్ ఇంటర్నెట్‌ను షేక్ చేసింది. సాధారణంగా రెడ్ కార్పెట్‌పై గౌన్లు కనిపిస్తాయి, కానీ తమన్నా స్పోర్టీ లుక్‌లో వచ్చి అందరినీ ఆశ్చర్యపరిచింది. దీనికి తోడుగా 'సెలిన్' బ్యాగ్, డైమండ్ నెక్లెస్ ధరించి 'లగ్జరీ ప్లస్ స్పోర్టీ' వైబ్‌ను పండించింది.

# ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా ఇల్లూరు లక్ష్మయ్య ఏకగ్రీవ ఎన్నిక..


- ప్రముఖ సామాజిక కార్యకర్త నీల రవీందర్ హర్షం..





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి22:** ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా ఇల్లూరు లక్ష్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారి మరియు ప్రముఖ సామాజిక కార్యకర్త నీల రవీందర్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు ఇల్లూరు లక్ష్మయ్యకి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నీల రవీందర్ మాట్లాడుతూ నిరాడంబర మూర్తి, సేవా తత్పరులు అయిన ఇల్లూరు లక్ష్మయ్య ఈ అత్యున్నత పదవిని చేపట్టడం మన వైశ్య జాతికే గర్వకారణం.ఆర్యవైశ్య సమాజం యొక్క అభ్యున్నతి కోసం, కుల బాంధవుల ఐక్యత కోసం వారు చేస్తున్న కృషి అనన్యం వారి అనుభవజ్ఞుడైన నాయకత్వంలో ఆర్యవైశ్య మహాసభ సామాజికంగా ఆర్థికంగా మరియు రాజకీయంగా మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నాను..

## ఆ రెండు సీన్లు యాడ్ చేసి ఉంటే సినిమా బ్లాక్ బస్టర్ అయ్యేది



స్టార్ డైరెక్టర్స్ లో సుకుమార్ ఒకరు. తన క్రియేటివిటీతో సినిమాలు తెరకెక్కించి మంచి విజయాలను అనుకున్నాడు సుకుమార్. జగడం సినిమాతో కెరీర్ మొదలు పెట్టి ఆర్యసినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నారు. ఆతర్వాత వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. వరుసగా సినిమాలు చేస్తూ సక్సెస్ లు అందుకుం టున్నారు. పుష్ప , పుష్ప 2 సినిమాలతో సంచలన విజయాలను అందుకున్నారు సుకుమార్.ఇక ఇప్పుడు సుకుమార్ ఎవరోతో సినిమా చేయనున్నారా అని ఆసక్తి అందరిలో నెలకొంది. ఇదిలా ఉంటే సుకుమార్ ఓ సినిమా గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తాను తెరకెక్కించిన ఓ సినిమాను కథ మార్చి తీసి ఉంటే బ్లాక్ బస్టర్ అయ్యేది అని అన్నారు సుకుమార్. ఆ సినిమా ఎదో తెలుసా.?ఇక ఇప్పుడు సుకుమార్ ఎవరోతో సినిమా చేయనున్నారా అని ఆసక్తి అందరిలో నెలకొంది. ఇదిలా ఉంటే సుకుమార్ ఓ సినిమా గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తాను తెరకెక్కించిన ఓ సినిమాను కథ మార్చి తీసి ఉంటే బ్లాక్ బస్టర్ అయ్యేది అని అన్నారు సుకుమార్. ఆ సినిమా ఎదో తెలుసా.?సుకుమార్ చేసిన సినిమాల్లో మహేష్ బాబుతో చేసిన వన్ నేనొక్కడినే సినిమా ఒకటి. ఈ సినిమా కమర్షియల్ గా విజయం సాధించకపోయినా చాలా మందికి ఫేవరెట్ సినిమా ఇది. ఇప్పటికీ ఓటీటీలో, టీవీల్లో ఈ సినిమాను తెగ చూస్తుంటారు ప్రేక్షకులు. అలాగే ఈ సినిమాలో మహేష్ బాబు యాక్టింగ్, దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం సినిమాకే హైలైట్ గా నిలిచాయి. ఈ సినిమా గురించి గతంలో సుకుమార్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..సుకుమార్ చేసిన సినిమాల్లో మహేష్ బాబుతో చేసిన వన్ నేనొక్కడినే సినిమా ఒకటి. ఈ సినిమా కమర్షియల్ గా విజయం సాధించకపోయినా చాలా మందికి ఫేవరెట్ సినిమా ఇది. ఇప్పటికీ ఓటీటీలో, టీవీల్లో ఈ సినిమాను తెగ చూస్తుంటారు ప్రేక్షకులు. అలాగే ఈ సినిమాలో మహేష్ బాబు యాక్టింగ్, దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం సినిమాకే హైలైట్ గా నిలిచాయి. ఈ సినిమా గురించి గతంలో సుకుమార్ ఓ హీరో నిజానికి డ్రామా ఆడుతున్నాడని, అతనికి మానసిక సమస్యలు లేవని స్పష్టమవుతుంది.కానీ ఆ వెర్షన్ కాదని మేము కథను మార్చి తీశాం.. ఆ వెర్షన్ ఎంపిక చేసుకోకపోవడానికి కారణం, హీరోకు సమస్య లేకపోతే సుకుమార్ అభిప్రాయపడ్డారు. కనీసం రెండు అదనపు సన్నివేశాలను చిత్రీకరించి, ఎడిటింగ్ టేబుల్‌పై రెండు వెర్షన్‌లను పోల్చి చూసే అవకాశం తనకు లభించి ఉంటే బాగుండేదని అలా చేసి ఉంటే సినిమా సూపర్ హిట్ అయ్యుండేది అని సుకుమార్ అన్నారు.కానీ ఆ వెర్షన్ కాదని మేము కథను మార్చి తీశాం.. ఆ వెర్షన్ ఎంపిక చేసుకోకపోవడానికి కారణం, హీరోకు సమస్య లేకపోతే ఎమోషన్స్ తగ్గుతాయని అనుకున్నాం. అయితే, ఈ మైండ్ గేమ్ వెర్షన్ ఎంపిక చేసుకొని ఉంటే హీరోయిజం చాలా బలంగా పెరిగి ఉండేదని సుకుమార్ అభిప్రాయపడ్డారు. కనీసం రెండు అదనపు సన్నివేశాలను చిత్రీకరించి, ఎడిటింగ్ టేబుల్‌పై రెండు వెర్షన్‌లను పోల్చి చూసే అవకాశం తనకు లభించి ఉంటే బాగుండేదని అలా చేసి ఉంటే సినిమా సూపర్ హిట్ అయ్యుండేది అని సుకుమార్ అన్నారు.



సింహ కోడూరి, సత్య ప్రధాన పాత్రల్లో దర్శకుడు రితిష్ రానా తెరకెక్కించిన చిత్రం 'మత్తు వదలరా-2'. ఇందులో ఫరియా అబ్దుల్లా హీరోయిన్. మత్తు వదలరా మూవీకి సీక్వెల్‌గా రూపొందిన ఈ చిత్రం.. మధ్య విడుదలై థియేటర్లలో ప్రేక్షకులకు ఫుల్ మీల్స్ పెట్టింది.

అలాగే ఓటీటీలోకి కూడా ట్రెండింగ్ లో దూసుకుపోతూ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది. ఈ చిత్రంలోని ప్రతీ క్యారెక్టర్ కావల్సినంత హ్యూమర్ అందిస్తుంది. ముఖ్యంగా సత్య కామెడీ సినిమాకే హైలైట్ అని చెప్పాలి. ఇదిలా ఉంచితే.. అప్పట్లో ఇన్‌స్టాలో 'వేర్ ఇజ్ రియా' అని మీమ్స్ ట్రెండ్ అయిన సంగతి తెలిసిందే.అలాగే ఓటీటీలోకి కూడా ట్రెండింగ్ లో దూసుకుపోతూ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది. ఈ చిత్రంలోని ప్రతీ క్యారెక్టర్ కావల్సినంత హ్యూమర్ అందిస్తుంది. ముఖ్యంగా సత్య కామెడీ సినిమాకే హైలైట్ అని చెప్పాలి. ఇదిలా ఉంచితే.. అప్పట్లో ఇన్‌స్టాలో 'వేర్ ఇజ్ రియా' అని మీమ్స్ ట్రెండ్ అయిన సంగతి తెలిసిందేఇక ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా తన అందంతో కట్టిపడేసింది. ఇప్పటికీ ఈ సినిమాను ఓటీటీలో చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు అభిమానులు. కాగా ఈ సినిమాలో ప్రతీ పాత్ర ఆకట్టుకోగా ఇప్పుడు ఓ అమ్మడి గురించి నెటిజన్స్ గూగుల్ లో గాలిస్తున్నారు.ఇక ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా తన అందంతో కట్టిపడేసింది. ఇప్పటికీ ఈ సినిమాను ఓటీటీలో చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు అభిమానులు. కాగా ఈ సినిమాలో ప్రతీ పాత్ర ఆకట్టుకోగా ఇప్పుడు ఓ అమ్మడి గురించి నెటిజన్స్ గూగుల్ లో గాలిస్తున్నారు.మత్తువదలరా 2 మూవీలో నటి రోషిణికి కూతురు క్యారెక్టర్‌లో నటించిన అమ్మాయి గుర్తుందా.? శాన్వి పాత్ర స్క్రీన్‌పై కనిపించేది కొంతసేపే.. అయినా ఆమె తన నటన, అందంతో ఆకట్టుకుంది. ఉన్నది కొంతసేపు అయినా ఆమె ప్రేక్షకులను కాట్టిపడేసింది. ఆమె మరెవరో కాదు.. సింధు రెడ్డి.

మత్తువదలరా 2 మూవీలో నటి రోషిణికి కూతురు క్యారెక్టర్‌లో నటించిన అమ్మాయి గుర్తుందా.? శాన్వి పాత్ర స్క్రీన్‌పై కనిపించేది కొంతసేపే..

అయినా ఆమె తన నటన, అందంతో ఆకట్టుకుంది. ఉన్నది కొంతసేపు అయినా ఆమె ప్రేక్షకులను రీల్స్ ద్వారా ఫేమస్ అయిన ఈ బ్యూటీకి.. ఇదే మొదటి తెలుగు చిత్రం. ఇన్‌స్టాలో మాంచి ఫాలోయింగ్ సంపాదించిన ఈ చిన్నది.. ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫోటోలు షేర్ చేస్తూ ఫాలోవర్స్‌ను అలరిస్తోంది. ఈ అమ్మడి ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.ఇన్‌స్టాలో రీల్స్ ద్వారా ఫేమస్ అయిన ఈ బ్యూటీకి.. ఇదే మొదటి తెలుగు చిత్రం. ఇన్‌స్టాలో మాంచి ఫాలోయింగ్ సంపాదించిన ఈ చిన్నది.. లేటెస్ట్ ఫోటోలు షేర్ చేస్తూ ఫాలోవర్స్‌ను అలరిస్తోంది. ఈ అమ్మడి ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

# హేయ్..! మత్తువదలరా 2 బ్యూటీ.. నువ్వేనా.